విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

మంగళవారం 08 అక్టోబరు 2024 8 పేజీలు

పాలస్తీనాపై దాడులు ఆపాలి

వామపక్షాల నిరసన

విశాలాంధ్ర – కాకినాడ : పాలస్తీనాపై యుద్ధం ప్రారంభమై ఏడాది అయిన సందర్భంగా ఇజ్రాయిల్ యుద్ధ ఉన్మాదాన్ని, అమెరికన్ సామ్రాజ్యవాదం దౌర్జన్యాన్ని ఖండిస్తూ దేశ వ్యాప్త పిలుపులో భాగంగా వామపక్షాలు సోమవారం కలెక్టరేట్ నుండి నిరసన ప్రదర్శన నిర్వహించాయి. కాకినాడలో సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన నిరసన సభ కార్యక్రమం ఉద్దేశించి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ మాట్లాడుతూ జాత్యహంకార ఇజ్రాయిల్ ఏడాదికాలంగా పాలస్తీనాపై యుద్ధం చేస్తూ దాదాపు 42 వేల మంది ప్రాణాలు హరించిందన్నారు. దీనివల్ల 26 లక్షల మంది ప్రజలు నిర్వాసితులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గాజా ప్రాంతం మొత్తం 60 శాతం ధ్వంసం అయిపోయిందని ఇజ్రాయిల్‌కి ఆయుధాలు అమ్ముకుంటూ యుద్ధాన్ని ప్రోత్సహిస్తున్న అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని ప్రజలు ఖండించాలని పిలుపునిచ్చారు. న్యూ డెమోక్రసీ నాయకుడు జె. వెంకటేశ్వర్లు, సిపిఐ (ఎంఎల్) నాయకులు ఆదినారాయణ, కాకినాడ జిల్లా సీపీఐ కార్యదర్శి కె. బోడకొండ, పౌరసంక్షేమ సంఘం అధ్యక్షులు దూసర్లపూడి రమణరాజు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్ది రెడ్ల సత్యనారాయణ, టి అన్నవరం, జిల్లా సమితి సభ్యులు పెద్దిరెడ్ల అర్జున్ రావు, సూరిబాబు, లక్ష్మణరావు, సూర్యనారాయణ, తిరుమల శెట్టి నాగేశ్వరరావు, పి వీరబాబు, పెద్దింశెట్టి రామకృష్ణ, చింతపల్లి అజయ్ కుమార్, టి రాజా, ఎంవి రమణ, పద్మ, ఈశ్వరి, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. వామపక్ష పార్టీల కార్యకర్తలు ప్రదర్శనలో పాల్గొని ఇజ్రాయిల్ మారణకాండ నశించాలి, అమెరికన్ సామ్రాజ్యవాదం నశించాలి ప్రపంచ శాంతి వర్ధిల్లాలి, పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెలపండి అంటూ నినాదాలు చేశారు.

ఏలూరులో : పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దేశం ఆయుధాలతో దాడులనునివారించాలని కోరుతూ ఈ దాడులను అరికట్టే విధంగా భారతదేశ ప్రధాని జోక్యం చేసుకోవాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఏలూరు పాత బస్టాండ్ సెంటర్లో ఆంధ్రప్రదేశ్ 10 వామపక్ష పార్టీల పిలుపులో భాగంగా పాలస్తీనా ప్రజలకు సంఘీభావ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి

మన్నవ కృష్ణచైతన్య, సీపీఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి, సిపిఐ (యం.ఎల్) న్యూ డెమోక్రసీ కార్యదర్శి బద్దా వెంకట్రావు మాట్లాడుతూ పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దేశం వైమానిక దాడులు మొదలుపెట్టి నేటికి సంవత్సరం కావస్తున్నదని తెలిపారు. రమారమిగా 85 వేల మంది ప్రజలు ఈ దాడుల్లో మరణించి ఉంటారని వివిధ కోణాల పరిశీలన అంచనాలో తెలుస్తున్నదని, ఈ దాడులు హాస్పటళ్లపై, స్కూల్ పిల్లలపై, కాలేజీలపై ఎక్కువమంది ప్రజలు నివసిస్తున్న ప్రాంతాల్లో పెను దాడులు చేశారని తెలిపారు. ఈ దాడుల వెనుక అమెరికన్ సామ్రాజ్యవాదుల కనుసన్నల్లో జరుగుతున్నదని పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి తీర్మానాలను,అమలు చేసే దిశగా ఇజ్రాయిల్ ప్రభుత్వం లేదని,ప్రజలపై రాకెట్ లాంచర్లతో దాడి చేస్తూ పాలస్తీనా దేశాన్ని స్వాధీనం చేసుకోవాలనే కుట్రతో యుద్ధం చేస్తున్నదని ఇది అప్రజాస్వామ్యమని నాయకులు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు యర్రా శ్రీనివాసరావు, మూంగం అప్పారావు, కె.వి రత్నం, కాకి నాని,ఎం క్రాంతి,రాచేటి జాను,దూళ్ల వీరి నాయుడు, రాజు, మంగరాజు రాము, నూకరాజు, శివ, కాకర్లశ్రీను, సీపీఐ నాయకులు బండి వెంకటేశ్వరరావు, ఉప్పులూరి హేమ శంకర్, రెడ్డి శ్రీనివాస్ డాంగే,పాల రామకృష్ణ, బల్ల కనకదుర్గారావు, ఉప్పులూరి లక్ష్మి, యు.భవాని, సీపీఎం నాయకులు పల్లం కిషోర్, శేషుబాబు,డి.ప్రసాద్,కే శ్రీనివాస్, శ్యామల రాణి, గోపి తదితరులు పాల్గొన్నారు.

మలికిపురంలో ర్యాలీ : పాలస్తీనా దేశం పై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం వలన 42 వేల మందికి పైగా ప్రజలు చనిపోయారని ఈ యుద్ధం ఇంకా కొనసాగితే అపార

ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని పలువురు నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే యుద్ధాన్ని ఆపి ప్రపంచ శాంతిని నెలకొల్పాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం మలికిపురంలో భారీ శాంతి ర్యాలీని నిర్వహించారు. జామా మసీదు నుండి మార్కెట్, గాంధీ బొమ్మల సెంటర్, ఏఎఫ్‌డిటి కాలేజీ, ▶మిగతా 2లో

అక్రమంగా భూములు కొనుగోలు చేస్తే ప్రతిఘటిస్తాం : సీపీఐ నాయకుల హెచ్చరిక

విశాలాంధ్ర – నూజివీడు : నూజివీడు మండలం సిద్ధార్థ నగర్ గ్రామంలో ఆర్ఎస్ నెంబర్ 1/1,1/2 లలో పేద గిరిజనుల సాగులో ఉన్న బంజరు భూములను ఎవరూ కొనవద్దని, అమ్మ వద్దని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని వెంకట రామారావు విజ్ఞప్తి చేశారు. సోమవారం సిద్ధార్థ నగర్‌లో జరిగిన సాగుదారుల సర్వసభ్య

సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం సీపీఐ నాయకత్వాన సిద్ధార్థ నగర్ గ్రామంలో వందలాది ఎకరాల బంజరు భూములను పేదలకు పంపిణీ చేసినట్టు తెలిపారు. ఆ భూములను ఇటీవల కొంతమంది తమకు పట్టాలు ఉన్నాయని చెబుతూ భూమి సాగు చేస్తున్న పేదలకు డబ్బులు ఎరచూపి కొనుగోలు చేస్తున్నట్లుగా తమ దృష్టికి వచ్చిందని ఈ భూములు బయట ప్రాంతాలకు చెందిన వారు ఎవరు కొనరాదని ఆయన పేర్కొన్నారు. కాదని ఎవరైనా ఈ భూములను కొనుగోలు చేస్తే సీపీఐ నాయకత్వంలో ఆ భూములను పునరాక్రమణ చేసి పేదలకు పంపిణీ చేయడం జరుగుతుంది తప్ప భూస్వాములకు చెందనివ్వబోమని ఆయన హెచ్చరించారు. ఈ భూములలో అనేక దశాబ్దాలుగా వివాదాలు ఉన్నాయని గతంలో పట్టాలు వచ్చాయని చెప్పిన వారి పట్టాలను, పాస్ ▶మిగతా 2లో

జిల్లాలో 26 వేల టన్నుల ఇసుక నిల్వలు

- త్వరలోనే 3 ఇసుక రీచ్‌లు
- జేసీ ధాత్రి రెడ్డి, ఎస్పి కిషోర్ వెల్లడి

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : జిల్లాలో పారదర్శకంగా, ప్రజలకు ఉచితంగా ఇసుకను అందించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ పి. దాత్రిరెడ్డి తెలిపారు. జిల్లాలో ప్రజలకు ఇసుక కొరత లేదని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా నెల రోజులకు సరిపడా 26 వేల టన్నుల ఇసుక అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. ప్రజల అవసరార్థం మరో నెల రోజుల్లో పోలవరం నియోజకవర్గంలోని పట్టిసీమ, గూటాల, గూటాల–1 ప్రాంతాల్లో ఇసుక రీచ్ లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి చెప్పారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో ఉచిత ఇసుక అమలు విధానంపై జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్‌తో కలిసి జాయింట్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధాత్రిరెడ్డి మాట్లాడుతూ త్వరలోనే పోలవరం మండలం ▶మిగతా 2లో..

యువతులను మోసగిస్తున్న 'నిత్య పెళ్లికొడుకు' అరెస్టు

- మ్యాట్రిమోనీ ఆధారంగా నేరాలకు పాల్పడుతున్న కళ్యాణ్ రెడ్డి
- నలుగురు యువతులను పెళ్లి చేసుకొని రూ.1.5 కోట్లకు శఠగోపం
- అద్దె విల్లాలు చూపించి తనవేనంటూ మోసం

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : పెళ్ళికాని యువతులే లక్ష్యంగా మోసాలకు పాల్పడుతున్న నెల్లూరు జిల్లాకు చెందిన ఒక నిత్య పెళ్లి కొడుకుని భీమడోలు పోలీసులు అరెస్టు చేశారు. తెలుగు భారత్ మ్యాట్రిమోనీ డాట్ కామ్ ను ఆధారంగా చేసుకొని ఇప్పటివరకు నలుగురు యువతులను మోసగించి వివాహం చేసుకొని వారి కుటుంబీకుల వద్ద నుండి లక్షల ▶మిగతా 2లో..

వృద్ధులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : వృద్ధులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని బయ్యనగూడెం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి సత్యనారాయణ పేర్కొన్నారు. మండలంలో బయ్యనగూడెం గ్రామంలో ఆరోగ్య విస్తరణ అధికారి ఎల్. సుబ్రమణ్యం ఆధ్వర్యంలో వృద్ధుల ఆరోగ్యంపై వైద్య పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ వృద్ధులు క్రమం తప్పకుండా రక్తపోటు, మధుమేహం, మూత్ర పరీక్షలు, తప్పనిసరిగా ఎప్పటికప్పుడు చేయించుకోవాలని తెలిపారు. ఏదైనా అనారోగ్యం సంభవిస్తే మందులు వాడాలని అన్నారు. రక్తపోటును అశ్రద్ధ చేస్తే, గుండెపోటు, పక్షపాతం బారిన పడే అవకాశం ఉందని, మధుమేహం పట్ల జాగ్రత్త తీసుకోవాలని లేని పక్షంలో కిడ్నీలు పాడైపోవడం, కంటి చూపు మందగించడం జరుగుతుందని, పలు సూచనలను ఇచ్చారు. తిమ్మిర్లు, ఒళ్ళు నొప్పులు, నిద్రలేమి, ఒంటరితనం బాధిస్తూ ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భాష, ఎం.ఎల్.హెచ్.పి రవితేజ, ఏఎన్ఎంలు జి. అనసూయ, ఎం. నాగమణి, హెల్త్ అసిస్టెంట్ కే. మోహన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నిత్య పెళ్లికొడుకు అరెస్టు (1వ పేజీ తరువాయి)

రూపాయల్లో సొమ్ములు వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ప్రముఖ ఇస్రో సంస్థలో పనిచేస్తున్నానని నమ్మబలికి నలుగురు యువతులను పెళ్లి చేసుకోవడమే కాకుండా వారి కుటుంబీకులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసి సుమారు రూ.1.5 కోట్లు వసూలు చేశాడు. ఈ మేరకు సోమవారం ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పి కె. ప్రతాప్ శివ కిషోర్ నిందితుడు ఆశం అనిల్ బాబు అలియాస్ కళ్యాణ్ రెడ్డితో పాటు మరో ఇరువురు అనుచరుల వివరాలను వెల్లడించారు. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని వెంకటగిరి మండలం, బంగారుపేట గ్రామానికి చెందిన అనిల్ బాబు మ్యాట్రిమోనీ ద్వారా సేకరించిన వివరాలను ఆధారంగా చేసుకొని పెళ్లి చూపుల పేరుతో ఇప్పటి వరకు 4 వివాహాలు చేసుకున్నట్లు వివరించారు. తనకు 100 ఎకరాల పొలం ఉందని, బెంగుళూరు, హైదరాబాద్ ప్రాంతాల్లో విలాసవంతమైన విల్లాలు ఉన్నాయని, తనకు గుణవంతురాలు అయిన యువతి భార్యగా వస్తే చాలని ధనవంతులైన యువతులకు గేలం వేస్తుంటాడు. తాను ఇస్రోలో హెచ్ఆర్ గా పనిచేస్తున్నానని తనకు లక్షల్లో ఆదాయం వస్తుందని యువతులను, వారి కుటుంబీకులను నమ్మిస్తుంటాడు. పెళ్లి చూపులకు వెళ్లిన వారి ఇంట్లో యువత ఉంటే వారికి ఇస్రోతో పాటు పెద్ద పెద్ద సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి వారి వద్ద నుండి లక్షల రూపాయలు సొమ్ము వేర్వేరు బ్యాంక్ అకౌంట్లకు జమ చేయించుకునేవాడు. అనిల్ బాబు మాటలు నమ్మి పెళ్లిచూపులకు వెళ్లే వారికి అనుమానం రాకుండా ఉండేందుకు హైదరాబాద్ శివారు చేవెళ్లలో అద్దెకి తీసుకున్న ఒక ఫామ్ హౌస్, బెంగుళూరు లో అద్దెకి తీసుకున్న విల్లాలు చూపించి అవి తనవేనని నమ్మించేవాడు. వాటిని చూసి మోసపోయిన యువతులను పెళ్లి చేసుకున్న తర్వాత కొంతకాలానికి వారిని చాకచక్యంగా వదిలించుకునే వాడు. ఇందులో భాగంగానే ఏలూరు జిల్లాలోని భీమడోలు మండలం గుండు గొలను గ్రామానికి చెందిన గుండా లక్ష్మీ కుమారిని నమ్మించి వారి రెండవ కుమార్తెను పెళ్లి చేసుకుంటానని, మూడవ కుమార్తె కు ఇస్రోలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి వారి వద్ద నుండి దఫా దఫాలుగా ఆన్లైన్ ద్వారా సుమారు రూ.9.53 లక్షలు తీసుకుని వారిని మోసం చేశాడు. ఈ నేపథ్యంలో విషయాన్ని గ్రహించిన లక్ష్మీకుమారి భీమడోలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో డిఎస్పి డి.శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో సిఐ యూజె.విల్సన్ కేసు నమోదు చేసి దర్యాప్తు ఆరంభించగా అనేక విషయాన్ని వెలుగు చూసాయి. దీంతో నిందితుడు అనిల్ బాబు అలియాస్ కళ్యాణ్ రెడ్డి కోసం గాలింపు చర్యలు చేపట్టి అతనితో పాటు మోసాల్లో పాలుపంచుకున్న కడప జిల్లా ఎర్రగుంట్ల మండలం కాలమల గ్రామానికి చెందిన తుంగ శశాంక, నంద్యాల జిల్లా, బనగానిపల్లి మండలంలోని బత్తులూరుపాడు గ్రామానికి చెందిన పల్లె హేమంత్ రెడ్డిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.2 లక్షలు నగదుతో పాటు ఒక కారు, ఐదు మొబైల్ ఫోన్లు, 13 సిమ్ కార్డులు, విలువైన డాక్యుమెంట్లు, ఏడు లక్షలు చెక్కు ఫేక్ అపాయింట్మెంట్ ఆర్డర్లు, రెండు లాప్టాప్ లు, కాళీ ఫేక్ అపాయింట్మెంట్ ఆర్డర్లు, ఇతరత్రా వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఎంత ప్రతిభ కనబరిచిన భీమడోలు సిఐ విల్సన్, భీమడోలు ఎస్సై వై సుధాకర్, భీమడోలు, ద్వారకా తిరుమల పోలీస్ కానిస్టేబుళ్లను ఎస్పీ కిషోర్ అభినందించారు.

డిప్యూటీ తహసీల్దార్‌గా ప్రసాద్ బాధ్యతలు

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్‌గా ఎన్.వి.డి. ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. పెదపాడు మండలంలో పనిచేస్తూ ఈయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. లింగపాలెం మండలంలో పనిచేస్తున్న డిప్యూటీ తహసిల్దార్ సునీతను పెదపాడు మండలానికి బదిలీ చేశారు. లింగపాలెం మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా ఎ. రఘురామ భద్రమూర్తి బాధ్యతలు చేపట్టారు.

ఇక్కడ పనిచేస్తున్న సత్యరాజు హఠాత్తుగా మృతి చెందడంతో ఖాళీ ఏర్పడింది. ఈ స్థానంలో జిల్లా పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న భద్రమూర్తిని సీనియర్ అసిస్టెంట్‌గా నియమించారు.

ఇసుక నిల్వలు

(1వ పేజీ తరువాయి)

పట్టిసీమ, గూటాల, గూటాల-1 డీ-సిల్టేషన్ పాయింట్స్ ద్వారా ఇసుకను అందుబాటులోకి తీసుకువస్తామని, తద్వారా సుమారు 60 వేల మెట్రిక్ టన్నుల ఇసుక లభ్యమయ్యే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం కుక్కునూరు మండలం ఇబ్రహీంపేట లో ఉన్న ఇసుక రీచ్ వద్ద 26 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని వెల్లడించారు.

ఇసుక తరలించే లారీలకు జీపీఎస్ అమర్చి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేశామన్నారు. 8886542999, 9533922444, 9493040757, 8074462376, 9550434613, 7842684296 ఫోన్ నెంబర్లతో నిత్యం ప్రజలకు ఫెసిలిటీ కేంద్రం ద్వారా ప్రభుత్వ యంత్రాంగం అందుబాటులో ఉంటూ పూర్తి సహకారం అందిస్తుందన్నారు. ఉచిత ఇసుక విధానంలో ఏదైనా సమస్యలు ఉంటే జిల్లా స్థాయి టోల్ ఫ్రీ నెం.1800-425-6025 మరియు 08812-234014 ద్వారా ఫెసిలిటీ సెంటర్ ను సంప్రదించవచ్చన్నారు. ఎవరైనా వినియోగదారులు పొరుగుజిల్లా తూర్పు గోదావరి జిల్లా నుండి ఇసుక పొందేందుకు ఆసక్తి కలిగియుంటే ఎరినమ్మఘాట్, దొండగుంటరేవు, ఔరంగాబాద్ డి-సిల్టేషన్ పాయింట్, పంధలపర్రు, పెండ్యాల, వాడపల్లి, ఓపెన్ ఇసుక రీచ్ ల నుంచి ఇసుకను పొందవచ్చన్నారు.

ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్ మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానం ద్వారా ప్రజలకు పారదర్శకంగా ఇసుక అందించటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఏదైనా అక్రమాలకు పాల్పడిన, దళారి వ్యవస్థలు ఉంటే చర్యలు ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఎక్కడైనా అక్రమాలు చోటుచేసుకుంటే 112 కి కాల్ చేసి సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రతిఘటిస్తాం

(1వ పేజీ తరువాయి)

పుస్తకాలను నకిలీవిగా ప్రభుత్వం నిర్ధారించిందని దానికి తగిన సాక్ష్యాధారాలు తమ వద్ద ఉన్నాయని అందువల్ల ఈ భూములను తిరిగి స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తే సీపీఐ నాయకత్వంలో ప్రతిఘటన తప్పదని ఆయన హెచ్చరించారు.

ఈ భూముల అభివృద్ధికి ప్రభుత్వం గతంలోనే అటవీ హక్కుల చట్టం కింద 180 మంది పేదలకు పట్టాలు మంజూరు చేసిందని, ఆ భూములలో 20 పైగా బోరుబావులు "జలధర్శిని" పథకం ద్వారా ఏర్పాటు చేశామన్నారు. ఈ భూములపై పేదలకు మాత్రమే హక్కు ఉందని ఆయన పేర్కొన్నారు. కొంతమంది అక్రమంగా ఈ భూములను ఆక్రమణ చేసేందుకు చేసే ప్రయత్నాలను సాగుదారులు ప్రతిఘటించాలని,బయట ప్రాంతాల వారు ఎవరు ఈ భూముల్లో ప్రవేశించకుండా నిరోధించాలని ఆయన సాగుదారులకు విజ్ఞప్తి చేశారు. సీపీఐ నియోజకవర్గ నాయకులు నిమ్మగడ్డ నరసింహారావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ పేదల హక్కుల కోసం నిరంతరం పోరాడుతుందని, దున్నేవాడికే భూమి నినాదంతో వేలాది ఎకరాలు భూమి పంపిణీ చేసినట్టు పేర్కొన్నారు. నూజివీడు ప్రాంతంలో పేదల సాగులో ఉన్న పదివేల ఎకరాల అటవీ బంజరు భూములలో పేదలకు హక్కులు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిద్ధార్థ నగర్ భూ పోరాట కమిటీ నాయకులు రాము,సేవియా శ్రీనివాస్ తదితరులతో పాటుగా పెద్ద సంఖ్యలో సాగుదారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కొత్త ఎత్తులతో భూస్వాములు,సంపన్నులు పేదలను మభ్య పెట్టి దొంగ పట్టాలతో భూములు ఆక్రమించకుండా ప్రతిఘటించాలని సాగుదారుల సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

దాడులు ఆపాలి

(1వ పేజీ తరువాయి)

పద్మజా థియేటర్ మీదుగా గుడిమెళ్లంక వంతెన వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ప్రదర్శకులు యుద్ధం వద్దు ప్రపంచ శాంతి వర్ధిల్లాలి, యుద్ధోన్మాదం నశించాలి, పాలస్తీనా పై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని వెంటనే నిలిపివేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

ర్యాలీని ఉద్దేశించి సిపిఐ రాజోలు నియోజకవర్గ కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ శాంతి నెలకొనాలంటే యుద్ధాన్ని తక్షణమే ఆపివేయాలన్నారు. అమెరికా ప్రత్యక్షంగా, పరోక్షంగా యుద్ధాలను ప్రోత్సహించి ఆయుధాల వ్యాపారం చేస్తున్నదని విమర్శించారు. యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్, అగ్రదేశాలు యుద్ధ నివారణకు ఆయా దేశాలతో శాంతి చర్చలు జరిపి యుద్ధాలను నివారించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి చెల్లిబోయిన తాతారావు, నాయకులు నల్లి బుజ్జి బాబు, దొండపాటి. భానోజీ, దొండపాటి. చిట్టిరాజు పిచ్చుక గంగాధరరావు, మేడిచర్ల సత్యనారాయణ, చంద్రమోహన్, టోనీ బాబు దీపాటి గంగాజలం, ఆకన నాగేశ్వరరావు, దేవ సురేష్ బాబు, శాబా మాస్టర్ మహమ్మద్, జియావుద్దీన్, అప్సర్, వై వెంకట్, దేవ రాజబాబు, దీపాటి సత్తిబాబు, బత్తుల రవి ప్రసాద్, కొండ సత్తిబాబు, సఖిలేశ్రీను, జంపన ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకులు నెక్కంటి సుబ్బారావును పరామర్శించిన కోనాల

విశాలాంధ్ర-నరసాపురం: అస్వస్థతతో వున్న సీపీఐ రాష్ట్ర నాయకులు నెక్కంటి సుబ్బారావును నరసాపురంలో ఆయన నివాసమందు సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి పరామర్శించారు.

గీత సొసైటీలకు 10 శాతం మద్యం షాపులు కేటాయించాలి

విశాలాంధ్ర -భీమవరం: కల్లు గీత సొసైటీలకు పది శాతం మద్యం దుకాణాలు కేటాయించాలని కోరుతూ చేతి వృత్తిదారుల సమాఖ్య, ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమ వారం పశ్చిమగోదావరి జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చేతివృత్తిదారుల సమాఖ్య, గీత కార్మిక సంఘం నాయకుడు ఎం.సీతారామ ప్రసాద్ మాట్లాడుతూ తరతరాలుగా గీత వృత్తిపై ఆధారపడి బతుకుతున్న గీత కార్మికులకు ఎంతో అన్యాయం జరుగుతుందని సొమ్ము ఒకడిది సోకొకడిది అన్న చందంగా గీత కార్మికులను అడ్డుపెట్టుకొని కొంతమంది వ్యాపారాలు చేస్తూ ఆదాయం సంపాదించుకుంటూ పెద్దవాళ్ళు అవుతున్నారని విమర్శించారు. ప్రభుత్వాలు కూడా అటువంటి వారికే సహకరిస్తూ నిజంగా కష్టపడే గీత కార్మికులకు అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. మద్యం పాలసీల్లో మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకే ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పాటు చేసే మద్యం దుకాణాల్లో పది శాతం కల్లుగీత సొసైటీలకు దుకాణాలు ఇవ్వాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఉద్యమాలకు ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో చేతి వృత్తిదారులు, గీత కార్మికుల సంఘ నాయకులు ఎం.శ్రీనివాసరావు, కే.బీ.ఎన్. బ్రహ్మం,నగడం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో ఎస్.ఆర్.కె.ఆర్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర -భీమవరం: జాతీయస్థాయిలో భోపాల్ లో జరిగిన ఏ టి వి డిజైన్ అండ్ రేసింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ఎస్.ఆర్.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు రెండవ స్థానంలో నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.మురళీ కృష్ణంరాజు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఐ ఎస్ ఎన్ ఈ ఈ మోటార్ స్పోర్ట్స్ జాతీయస్థాయిలో ఫార్ములా ఆఫ్ రోడ్ మినీ బజా(ఫామ్ బి)-2024 పేరిట సెప్టెంబర్ 27వ తేదీ నుండి అక్టోబర్ ఒకటవ తేదీ వరకు వివిధ విభాగాల్లో పోటీలను భోపాల్ లోని సాగర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో నిర్వహించిన పోటీల్లో టీం గోదావరి పేరిట పాల్గొని విజయం సాధించారని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగంగా విజేతలు దెంగేటి శ్రీ సాయి సుప్రీత్, సుదపల్లి చంద్రశేఖర్, బొగ్గవరపు శ్రీ సాయి సూర్య దీప్, రెడ్డి పూర్ణచంద్ర, ఆర్గాన్ని పుష్కర్ వికాస్ వర్మ, పాలుపూరి వెంకట దుర్గా సాయిరాంలను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ సత్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతిరాజు, మెకానికల్ హెడ్ డాక్టర్ కె.సురేష్ బాబు, డాక్టర్ పి.రామ్మూర్తి రాజు, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ ఎం.అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు పరిష్కరించాలి : కలెక్టర్ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో వచ్చిన ప్రతి ఒక్క వినతిని క్షుణ్ణంగా పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. "ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి 146 అర్జీలను స్వీకరించారు. వీరితో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ జె.ఉదయభాస్కరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు, జిల్లాలో దృష్టి సారించాల్సిన అంశాలపై శ్రద్ద వహించాలని సూచించారు. రెవెన్యూ, హౌసింగ్, పెన్షన్లు, పట్టాదారు పాసుపుస్త కాలు మంజూరు, డిపిఓ, ఉపాధి పనులు, తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ జె.ఉదయభాస్కరరావు, డ్వామా పిడి డా.కె.సి.హెచ్.అప్పారావు, జిల్లా గ్రామం వార్డు సచివాలయం అధికారి వై.దోసి రెడ్డి, వయోవృద్ధుల అప్పీలేట్ ట్రిబ్యునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పి.ఎం యశస్వి ఉపకారవేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లాలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి 9వ, 10వ తరగతి,ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బిసి,ఇబిసి, సంచార జాతుల కులములకు చెందిన విద్యార్థిని విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ.ఎం.యశస్వి పథకం కింద ఉపకారవేతనాలు పొందుటకు అర్హత కలిగిన విద్యార్థుల నుండి దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారిత అధికారి ఆర్.వి. నాగరాణి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత 9వ, 10వ, తరగతి చదువుచున్న విద్యార్థిని విద్యార్థులు ఈ నెల 15వ తేదీ లోపు,ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుచున్న వారు ఈ నెల 31వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకొనవలెను. దరఖాస్తుతో పాటుగా కుల,ఆదాయ, పాఠశాల/కళాశాల ధృవీకరణ పత్రములను ఆన్లైన్లో పొందుపర్చాలన్నారు. దరఖాస్తు చేసుకొను విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రుల ఆదాయం రూ.2.50 లక్షలకు మించరాదన్నారు. పూర్తి వివరములకు https://vet.nta.ac.in వెబ్సైట్ ను సందర్శించాలన్నారు.

నూజివీడులో మీ కోసం

విశాలాంధ్ర -నూజివీడు : నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ 10 లోని

పలువుండాల నుంచి ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఆర్డీవో ఎం. వాణి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల నుండి వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను నిర్ణీత సమయంలో పరిష్కరించడానికి చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు.

ప్రశాంతంగా టెట్ పరీక్ష

విశాలాంధ్ర- ఏలూరు: ఏలూరు జిల్లాలో సోమవారం టెట్- 2024 పరీక్ష ప్రశాంతంగా జరిగిందని డీఈఓ ఎస్ అబ్రహం తెలిపారు. ఉదయం జరిగిన పరీక్షకు 186 మందికి గాను 168 మంది హాజరు కాగా 18 మంది హాజరు కాలేదు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలు 168 మందికి గాను 164 మంది హాజరు కాగా 22 మంది హాజరు కాలేదని డీఈవో తెలిపారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర -భీమవరం: ప్రభుత్వాసుపత్రిలో పారిశుధ్య కార్మికులు సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆసుపత్రి వద్ద పారిశుధ్య కార్మికులు సోమవారం ఎఐటియుసి అధ్వర్యంలో ఆందోళన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరంలోని వంద పడకల ఆసుపత్రికి 30 మంది పారిశుధ్య కార్మికులు పనిచేయాల్సి ఉండగా 10 మందితోనే పని చేయిస్తున్నారని, పనిభారం పెరిగిపోయిందని వెంటనే ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దోబీలు, కాంపౌండర్ చేయాల్సిన పనులు కూడా పారిశుధ్య కార్మికులతో చేయిస్తున్నారని, వైద్యులు వేధింపులకు దిగుతున్నారని ఆయన ఆరోపించారు. గత ఐదు మాసాలుగా వేతనాలు అందించడం లేదని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం ఇరవై ఆరు వేల రూపాయలు ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆందోళన కార్యక్రమంలో సారమ్మ, దుర్గ, లక్ష్మి, వెంకటలక్ష్మి, ఏసమ్మ, భావన తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాల సేవలు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర- ఏలూరు : ఏలూరు నగర ప్రజలు ఆరోగ్య కేంద్రాలు అందిస్తున్న సేవలు వినియోగించుకోవాలని అసిస్టెంట్ మలేరియా అధికారి జే.గోవిందరావు సూచించారు. ఏలూరులోని లంబాడి పేట లో ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం సందర్శించారు. అనంతరం అక్కడికి వచ్చిన పేషెంట్స్ తో మాట్లాడుతూ ఏలూరు పట్టణంలో దాదాపు 13 పట్టణ ఆరోగ్య కేంద్రాలు పనిచేస్తున్నా యని అన్నారు. ఆరోగ్య కేంద్రాలలో దాదాపు 63 రకాల ఉచిత రక్త పరీక్షలు , మూత్ర పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. దాదాపుగా మనిషికి ఏ పరీక్ష అవసరమో ఆ పరీక్షలు అన్నీ పట్టణ ఆరోగ్య కేంద్రాలలో లభిస్తాయని ముఖ్యంగా షుగర్ పరీక్ష, డెంగు,మలేరియా, టైఫాయిడ్ పరీక్ష, కొలెస్ట్రాల్, ప్లేట్లెట్ పరీక్షలు, కఫం పరీక్ష, గర్భిణీ స్త్రీలకు ఉచిత పరీక్షలు, ఉచిత వ్యాధి నిరోధక టీకాలు, ఉచిత మూత్ర పరీక్షలు ఇలా 63 రకాల ఉచిత పరీక్షలు నిర్వహిస్తారు అని తెలిపారు. కాబట్టి ప్రజలు ప్రభుత్వ సేవలు ఉపయోగించుకుని ధన వ్యయాన్ని అరికట్టుకోవాలని, ప్రజలు అంటు వ్యాధుల పట్ల ముఖ్యంగా డెంగ్యూ జ్వరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని డెంగ్యూ దోమ మంచి నీటి నిల్వ ప్రాంతాలులో పెరుగుతాయి కాబట్టి నీటి నిల్వ ప్రాంతాలైన తొట్టెలు, డ్రమ్ములు, నీళ్ల ట్యాంకులు కడిగి మూతలు పెట్టుకోవాలని సూచించారు. అనారోగ్య సమస్య వస్తే అశ్రద్ధ చేయకుండా వెంటనే పట్టణ ఆరోగ్య కేంద్రం సందర్శించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో లంబాడి పేట పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ట్వింకిల్, మలేరియా హెల్త్ అసిస్టెంట్ మేక శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో తాగునీటి సమస్య పరిష్కరించరా?

–చాట్రాయి ఎంపీపీ లంక నిర్మల

విశాలాంధ్ర - చాట్రాయి: చాట్రాయి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో అనేక ఆసక్తికరమైన పరిణామాలకు అద్దం పట్టింది. సోమవారం లంక నిర్మల అధ్యక్షతన జరిగిన చాట్రాయి మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ లంక నిర్మల సమావేశం ప్రారంభం నుంచే ప్రజా సమస్యలను ముఖ్యంగా పాఠశాల విద్యార్థుల తాగునీటి సమస్యను ప్రస్తావించారు.

ఎంఇఓ సింపుల్ గా తీసుకున్నప్పటికీ ఇన్చార్జి ఎంపీడీవో గా బాధ్యతలు తీసుకున్న జి రాణి సమస్యకు ఉన్న ప్రాధాన్యతపై లోతైన సమీక్ష చేయడం కొత్తదానానికి నాంది పలికారు. ఎంఇఓ బ్రహ్మాచారి విద్యా రంగం గురించి వివరిస్తుం డగా ఎంపీపీ ప్రశ్నిస్తూ గత సమావేశంలో మండలంలోని అనేక పాఠశాలలలో నాడు నేడు లో తాగునీటితో సౌకర్యం కోసం నిర్మించిన వాటర్ ప్లాంట్లు మరమత్తులు గురించి మాట్లాడాం సభ్యులు అనేక ప్రశ్నలు వేశారు. వాటి సంగతి ఏమైంది, మరమ్మత్తులు చేయించారా లేదా...? అని ప్రశ్నించగా ఎంపీడీవో జోక్యం చేసుకుని చిన్నపిల్లల విషయంలో నిర్లక్ష్యం వద్దని మంచినీరు లేకపోతే డయేరియా వచ్చే ప్రమాదం ఉందన్నారు.

మండల పరిషత్ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సుబ్బారెడ్డి కూడా తాగు నీటి సమస్యను ప్రశ్నించారు. మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు మాట్లాడుతూ మండలంలోని తుమ్మగూడెం గ్రామంలో ఉన్న ఉర్దూ పాఠశాలలో ఉర్దూ టీచర్ లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధుల ప్రశ్నలపై ఎంపీడీవో గతంలో ఎన్నడూ లేని విధంగా సావధానంగా సమాధానాలు ఇచ్చి మెప్పిం చారు. 22 శాఖలకు 10 శాఖల అధికారులు హాజరయ్యారు. సమావేశంలో జెడ్పీటీసీ చెలికాని అనూష, మండల వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయలక్ష్మి ఎలక్ట్రికల్ ఏఈ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌లో 239 అర్జీలు స్వీకరణ

– జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు: నాణ్యత ప్రమాణాలతో అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి అధికారులను ఆదేశించారు.

సోమవారం ఏలూరు జిల్లా కలెక్టరేట్ లోని గోదావరి సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు, ఫిర్యాదు లను జిల్లా జాయింట్ కలెక్టర్ స్వీకరించారు.జిల్లా జాయింట్ కలెక్టర్ తో పాటు జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి,జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, డిఆర్డిఏ పిడి ఆర్.విజయ రాజు,ఆర్డిఓ అచ్యుత అంబరీష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె. భాస్కర్, అర్జీదారుల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ లో ప్రజల నుండి 239 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. ఈ అర్జీల్లో భూమి తగాదాలు, హౌసింగ్, ల్యాండ్ సర్వే, పారిశుధ్యం, రోడ్లు, ఎలక్ట్రికల్, కో-ఆపరేటివ్ సొసైటీ తదితర వాటికి సంబంధిం చిన అర్జీలు స్వీకరించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రేషన్‌లో నిత్యావసర సరుకులు ఇప్పించండి

– ప్రజాసంఘాల వినతి

విశాలాంధ్ర - చాట్రాయి : ప్రభుత్వ ప్రజా పంపిణీ వ్యవస్థ రేషన్ షాపుల ద్వారా సరుకులన్నీ ఇప్పించాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కొమ్ము ఆనందం సామాజిక చైతన్య వేదిక ఆర్గనైజర్ ఇవి శ్రీనివాసరావు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం అందజేశారు.

సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సిపిఐ అనుబంధ వ్యవ సాయ కార్మిక సంఘం చాట్రాయి మండల నాయకులు కొమ్ము ఆనందం సామాజిక చైతన్య వేదిక ఆర్గనైజర్ ఈవీ శ్రీనివాసరావులు తహశీల్దారు డి.ప్రశాంతికి వినతిపత్రం అందజేశారు. అనంతరం కొమ్ము ఆనందం మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజాపంపిణీ వ్యవస్థలో గత కొన్ని నెలలుగా చాట్రాయి మండలంలో అనేక గ్రామాలలో కందిపప్పు సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. కచ్చితంగా ప్రతినెలా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సామాజిక చైతన్య వేదిక ఆర్గనైజర్ ఇవి శ్రీనివాసరావు మాట్లాడుతూ. ప్రస్తుతం ఇస్తున్నవే కాకుండా నిత్యవసర సరుకులు అన్ని రేషన్ షాపులో ఇప్పించాలని డిమాండ్ చేశారు. దసరా దీపావళి వంటి పండుగలకు నిత్యావసరాలు సక్రమంగా అందించాలని డిమాండ్ చేశారు.

అనుమతులు లేకుండా మందుగుండు సామగ్రి నిల్వలుంటే కఠిన చర్యలు

విశాలాంధ్ర-టి.నరసాపురం: అనుమతులు లేకుండా మందుగుండు సామగ్రి నిల్వలు కలిగివుంటే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఎం. జయ బాబు హెచ్చరిం చారు. స్థానిక పోలీసు వద్ద సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగను పురస్క రించుకొని మండలంలో ఎక్కడ బాణసంచా సామాగ్రి అక్రమ నిల్వలు వున్నా వెంటనే సీజ్ చేస్తామని తెలిపారు. గతంలో లైసెన్సులు పొంది దీపావళి షాపులు ఏర్పాటు చేసుకొన్న బాణాసంచా విక్రయదారులు మిగిలిన బాణాసంచా సామాగ్రిని వెంటనే పర్మినెంట్ గోడౌను కలిగిన షాపుల వద్ద భద్రపరుకోవాలని తెలిపారు. అనుమతులు లేని ఎటువంటి షాపుల వద్ద అయిన బాణాసంచా విక్రయాలు జరిగినా, నిల్వలు ఉన్నా వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామన్నారు.

పాలకొల్లు రూరల్ కార్యదర్శిగా సత్యనారాయణ రెడ్డి

విశాలాంధ్ర - పాలకొల్లు : పాలకొల్లు రూరల్ యాళ్ళవానిగరువు గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శిగా గుడిమెట్ల సత్య నారాయణ రెడ్డి బాధ్యతలను స్వీకరించారు. సోమవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈనెల 5న తాను విధులలో చేరానన్నారు. గతంలో కవిటం, చిన మల్లం, మట్లపర్రు, ముదునూరు, బట్లమగుటూరు, పెనుగొండ, చించినాడ, కవిటం గ్రామాలకు పంచాయతీ కార్యదర్శిగా పనిచేసానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు.

క్రీడాకారులకు డీఈఓ అభినందనలు

విశాలాంధ్ర -ఏలూరు: ఈ నెల రెండు నుంచి ఏడో తేదీ వరకు ఎన్టీఆర్ జలాల్లో జరిగిన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన 11 మంది క్రీడాకారులు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించి నందుకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ అబ్రహం అభినందించారు.విద్యార్థులను ఉద్దేశించి డీఈవో మాట్లాడుతూ జాతీయస్థాయి క్రీడలలో కూడా విద్యార్థులు రాణించాలని అన్నారు. విద్యార్థులు మంచి లక్ష్యాలు సాధించి, ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు . క్రీడాకారులను అభినందించిన వారిలో ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ కే అలివేలు మంగ , పోణంగి హెచ్ ఎం జి ఎస్ పద్మజ, పి డి లు రవిబాబు, సిహెచ్ రమేష్ ,కే దుర్గాప్రసాద్ లు ఉన్నారు.

శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలో బలుసులమ్మ అమ్మవారు

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: దసరా శరన్నవ రాత్రుల మహోత్సవంలో భాగంగా ఐదవ రోజు సోమవారం పుర దేవత శ్రీ బలుసులమ్మ అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. సుమారు 49 లక్షల రూపాయలతో గుడి ప్రాంగణంలో అలంకరణ చేశారు. ధనధాన్య ధైర్య విజయ విద్య సౌభాగ్య సంతాన వరాలను ప్రసాదించే అష్టలక్ష్మి సమిష్టి రూపమే మహాలక్ష్మి గా ఉదయం నుంచి ప్రత్యేక పూజల్లో మహాలక్ష్మి అమ్మవారిని భక్తులు దర్శనం చేసుకున్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వెలవలపల్లి ప్రదీప్ శర్మ, వెలవలపల్లి గోపీనాథ్ శర్మ, బాదంపూడి మల్లిఖార్జున శర్మ, కర్రి జయప్రకాశ్,నీలం సురేష్,నాయుడు బాలాజీ,సుంకర ధనబాబు, దాట్ల జగన్నాధ రాజు, బొలిశెట్టి సుబ్బారావు, మళ్ళీడి రాము,చవ్వకుల రమణ, బయనపాలేపు ముఖేష్, చామన కిరణ్,మల్లిక్,సందాక విజయ్,పద్మ, బలుసులు,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నేడు పంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణ

విశాలాంధ్ర- ఉంగుటూరు: ఉంగుటూరు మండలానికి చెందిన ఉపసర్పంచ్ లకు, వార్డు సభ్యులకు ఈ నెల 8,9తేదీలలో పంచాయతీ రాజ్ వ్యవస్థ గురించి శిక్షణ తరగతులు జరుగుతాయని ఎంపీడీవో రాజ్ మనోజ్ తెలిపారు. ఆ మేరకు ఆయన సోమ వారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ శిక్షణ తరగతులను ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు కొరిపల్లి జయలక్ష్మి ప్రారంభిస్తారని ఎంపీడీవో రాజ్ మనోజ్ తెలిపారు.

డాక్యుమెంట్ పోయినది

కడియం సబ్ రిజిస్ట్రార్ నందు గల బొమ్మూరు గ్రామమునకు సంబంధించి గాయత్రి నగర్- 2 లో గల సర్వే నం:74 లోగల ప్లాట్ నెం:93కు సంబందించి గునుకుల నారాయణరావుకు చెందిన 220 గజములు ఆస్తికి సంబంధించిన 4430/2012 ఒరిజినల్ డాక్యుమెంట్కు లింక్ డాక్యుమెంట్ నెం: 316/2007 అసగా పీతల విజయలక్ష్మి పెండ్యాల వెంకట లక్ష్మీ కామేశ్వరికి రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్ పోయినది. ఏలూరు జిల్లా కైకలూరు మండలం కైకలూరులో ఇంటి నుండి జిరాక్స్ తీసుకుని వస్తుండగా పోయినది. డాక్యుమెంట్స్ ఎవరికన్నా దొరికినచో తెచ్చి ఇవ్వగలరు.

గునుకుల జితేంద్ర (అడ్వకేట్)
తండ్రి గునుకుల నారాయణరావు
కైకలూరు, సెల్ : 9059374564

మా భూమి మాకు అప్పగించండి

వృద్ధ దంపతుల ఆవేదన

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : తమ భూమిని తమకు ఇప్పించాలి అంటూ వృద్ధ దంపతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు సాధనాల సుబ్బారావు భార్య సౌదామణి తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వృద్ధ దంపతులు సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డబ్బులకు ఆశపడిన తహసిల్దార్ కార్యాలయంలోని ఉద్యోగులు నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి లక్షలాది రూపాయలు దండుకుంటున్నారన్నారు. వాటిని అడ్డం పెట్టుకున్న వ్యక్తులు కిరాయి వ్యక్తులతో కలిసి నాలుగు రోజుల క్రితం అక్రమంగా తమ పొలంలోకి ప్రవేశించి దౌర్జన్యం చేశారని అన్నారు. సుబ్బారావు దంపతులు దాదాపు నలభై సంవత్సరాలుగా సాగు చేస్తున్న 219/2, మరియు219/1 సర్వే నంబర్ కలిగిన 2.74 ఎకరాల భూమిని కొయ్యల గూడెం తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగి ఒకరు పకడ్బందీగా పేర్లు మార్చి ఆన్లైన్ లో నమోదు చేశారన్నారు. రూల్స్ కి వ్యతిరేకంగా చనిపోయిన ముంగమూరి సూరయ్య ఖాతా నెంబర్ 145 తోనే యాదవోలుకు చెందిన ఎం. సూర్యరమేష్ కు ఆన్లైన్ చేశారని, అదే భూమి మళ్లీ రాజవరం కి చెందిన పల్లంట్ల అరుణకు చెందిన భూమిగా ఆన్లైన్ చేశారన్నారు. ఖాతా నెంబర్ ఒక వ్యక్తికి కేటాయించిన తరవాత వేరొక వ్యక్తికి భూమి మార్పు చేస్తే ఖాతా నెంబర్ కూడా మారుతుంది. కానీ అటు వంటిది ఏమీ లేకుండానే ఇద్దరు వ్యక్తులకు చనిపోయిన వ్యక్తికి చెందిన నెంబర్ తోనే ఆన్లైన్ చేయడం అన్యాయం, అవినీతి అన్నారు. రాజవరం గ్రామంలోనే మరొక చోట 378/2 హెచ్, 382/21, సర్వే నెంబర్ లోని 1.84 సెంట్లు భూమి కూడా తాము ముప్పై సంవత్సరాల నుంచి సాగు చేస్తున్నామన్నారు. దానిని కూడా చీకట్ల పాటమ్మ (ఖాతా నెంబర్ 141) పేరిట సిహెచ్ గంగరాజుకు అనుకూలంగా ఉండేటట్లు అక్రమంగా ఆన్లైన్ నిర్వహించారని వృద్ధ దంపతులు వాపోయారు. ఇటీవల నిర్వహించిన జగనన్న రీసర్వే ఆర్వోఆర్ రికార్డ్స్ లలో రెండు చోట్ల సదరుభూమి మా ఆధీనంలోనే ఉన్నట్లు రెవెన్యూ అధికారులు నిర్ధారించారన్నారు. కానీ మండల రెవెన్యూ కార్యాలయంలోని ఉద్యోగులు మమ్మల్ని మోసం చేసి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి వేరొకరికి ఇచ్చారన్నారు. మీడియా ద్వారా సమస్యను తహసిల్దార్ కే చెల్లన్న దృష్టికి తీసుకువెళ్లగా దీనిపై విచారించి చర్యలు తీసుకుంటామని న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారని వృద్ధ దంపతులు తెలిపారు. వృద్ధులకు మద్దతుగా వామ పక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఆశలను అవకాశాలుగా మలుచుకునేందుకు ఆధునిక టెక్నాలజీ

ఏపీ నిట్‌లో ఘనంగా టెడ్ ఎక్స్

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లో అల్కమి ఆర్డినరీ టు ఎక్స్ ట్రా ఆర్డినరీ అనే అంశంపై టెడ్ ఎక్స్ (టెక్నాలజీ, ఎంటర్టైన్మెంట్, డిజైన్) కార్యక్రమాన్ని రవీంద్ర కళాభారతి ఆడిటోరియంలో సోమవారం నిర్వహించారు. నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ బిఎస్.మూర్తి, ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఐబిఎమ్ కన్సల్టెన్సీ లీడర్ సందీప్ చటర్జీ మాట్లాడుతూ ఆశలను అవకాశాలుగా మలుచుకునే సాధనమే ఆధునిక టెక్నాలజీ అని, విద్యార్థులు వినూత్న ఆలోచనలు చేస్తూ సరికొత్తగా జీవించాలని తెలిపారు. సప్లయ్ చైన్ మేనేజ్మెంట్ ఇన్నోవేషన్ ప్రాముఖ్యతను, స్థిరమైన భవిష్యత్తును ప్రోత్సహించడంలో దాని పాత్రను విద్యార్థులకు వివరించారు. పారిశ్రామికవేత్త మెహర్ సాయి మాట్లాడుతూ దేశాభివృద్ధి రథాన్ని పరుగులు తీయించాల్సిన బాధ్యత యువతరానిదేనన్నారు. విద్యార్థులు సొంతంగా కంపెనీలను ఏర్పాటు చేసి పదిమందికి జీవనోపాధి కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు.ఆటోమేటిక్ పరిశ్రమ వ్యవస్థాపకత,వాటిలో ఎదురయ్యే సవాళ్లు, విజయాల గురించి వివరించారు. భారతదేశంలో ఎన్నో గిన్నీస్ రికార్డులను సొంతం చేసుకున్న ప్రముఖ బ్రెయిన్ కోచ్ జయసింహ మాట్లాడుతూ జ్ఞాపక శక్తిని పెంపొందించుకునే వివిధ పద్ధతుల గురించి విద్యార్థులకు కులంకుషంగా వివరించారు. మాజీ ఐఏఎస్ అధికారి వివేక్ ఆత్రేయ

మాట్లాడుతూ మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందన్నారు. విద్యార్థులు నిత్య అన్వేషిగా ప్రతిరోజు ఏదోక కొత్త విషయాన్ని నేర్చుకోవాలని సూచించారు. సినీ గాయకురాలు ఇంద్రావతి చౌహన్ మాట్లాడుతూ 2021 సంవత్సరంలో విడుదలైన ది పుష్ప రైజ్ సినిమాతో తన సినీ జీవితం ప్రారంభమైందని తెలిపారు. తాను పాడిన మొదటి పాట హిట్ కావటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జీవితంలో తాను ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ఈ స్థాయికి చేరుకున్నానని వివరించారు. ప్రముఖులను ఆచార్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఎలక్ట్రికల్ ఇంజనీర్ విభాగం ఆచార్యులు డాక్టర్ పెద్దపాటి శంకర్ కో ఆర్డినేటర్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు తలారి రేష్మా, డాక్టర్ కార్తికేయ శర్మ, డాక్టర్ రాజేశ్వరరెడ్డి, డాక్టర్ వి.సందీప్, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ హిమబిందు, వైద్యాధికారిణి అమృత తదితరులు పాల్గొన్నారు.

మత విశ్వాసం భక్తిని పెంపొందించేదిగా ఉండాలి

ఎమ్మెల్యే రోషన్ కుమార్

విశాలాంధ్ర - కామవరపుకోట : మత విశ్వాసం భక్తిని పెంపొందించేదిగా ఉండాలని చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ అన్నారు. కొత్తూరు ఆర్ సి ఎం మేరీ మాత దేవాలయంలో నిర్వహిస్తున్న పండుగ కార్యక్రమంలో సోమవారం చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జపమాలజ్ఞి పండుగ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరంగా ఉందన్నారు. భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేసి భక్తిని కలిగి దీనులకు సహాయం చేయాలని సూచించారు. ఎమ్మెల్యే రోషన్ కుమార్ ను దేవాలయం తరఫున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్స్, సిస్టర్స్, కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ వార్షిక కార్యాచరణ ప్రణాళికపై శిక్షణ

విశాలాంధ్ర- పాలకోడేరు : నేటినుండి రెండు రోజులపాటు పాలకోడేరు మండల పరిషత్ సమావేశ మందిరంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ వార్షిక కార్యచరణ ప్రణాళిక 2024-25 సంబంధించి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మురళి గంగాధర్ రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. దీనికి సంబంధించి డైరెక్టర్ ఏపీ ఎస్ఐ ఆర్ డి పి ఆర్ విజయవాడ వారి ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలోని ఉప సర్పంచ్, మరియు ఇద్దరేసి వార్డు సభ్యులు చొప్పున ఈ శిక్షణా తరగతులకు హాజరవలసి ఉంటుందని ఈ యొక్క శిక్షణ తరగతులు 8 మరియు 9వ తేదీలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతుందని, తెలిపారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీల సాధారణ కనీస పరిపాలన విధానం, ఏపీ ఆర్ పి చట్టం 1994 యొక్క ముఖ్య నిబంధనలు, గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం, వ్యర్ధాల నిర్వహణ, తాగునీటి సరఫరా, లేఅవుట్ మరియు బిల్డింగ్ ప్లాన్ నిబంధనలు, గ్రామ పంచాయతీ ఆస్తులు, వీధి దీపాలు, విద్యుత్ బిల్లుల నిర్వహణ మొదలగు అంశాలపై శిక్షణ ఉంటుందని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.

కాపు సంక్షేమసేన కుట్టుమిషన్ల పంపిణీ

విశాలాంధ్ర-వీరవాసరం: మహిళలు స్వయం ఉపాధి పొందడానికి కాపు బలిజ సంక్షేమ సేన కృషి చేస్తుందని సంక్షేమ సేన నాయకులు గుండా రామకృష్ణ అన్నారు. స్థానిక పాత భారతి స్కూల్ ఆవరణలో 25మంది శిక్షణ పొందిన మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి అవకాశాల కోసం తగిన ప్రణాళికలను రూపొందించు కోవాలన్నారు. సంక్షేమసేన అధ్యక్షులు, సీనియర్ రాజకీయ నాయకులు చేగొండి హరిరామ జోగయ్య రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తూ కృషి చేస్తున్నారన్నారు. మండ లంలో సంక్షేమసేన వివిధ సంస్థల సహకారంతో ఇప్పటివరకు 150 పైగా కుట్టుమిషన్లను పంపిణీ చేసామని, ఇందులో కాపులతో పాటు బి.సి. వర్గాలకు 30 శాతం ఇచ్చామని చెప్పారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జరిమానా

విశాలాంధ్ర -ఏలూరు: మద్యం సేవించి వాహనాలు నడుపుతూ దొరికిన 10 మందికి 32,300 రూపాయలు జరిమానా విధిస్తూ ఫస్ట్ స్పెషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ తీర్పు చెప్పారని ట్రాఫిక్ ఎస్ఐ టిఎస్ రంగారావు తెలిపారు. స్థానిక రైల్వే స్టేషన్ వద్ద గల గూడ్స్ రోడ్డు లో ఆర్ఎస్ఐ, సార్జెంట్ కె. వెంకటేష్, ట్రాఫిక్ పోలీసులు కలిసి వాహనాల తనిఖీ చేస్తున్న సమయంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుబడిన వీరికి ట్రాఫిక్ ఎస్ఐ టి.ఎస్.రంగారావు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి నట్లు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ రైటర్ అంజిబాబు తెలిపారు.

కొనసాగుతున్న ఏపీ టెట్ ఆన్‌లైన్ పరీక్షలు

విశాలాంధ్ర - గండేపల్లి : మండలంలోని సూరంపాలెం ఆదిత్య యూని వర్సిటీలో సోమవారం ప్రారంభమైన ఏపి టెట్-2024 ఆన్లైన్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డా ఎం శ్రీనివాస రెడ్డి తెలిపారు. జరిగిన పరీక్షలకు 220 మంది‌కి 186 మంది హాజరుకాగా, 34 మంది గైర్హాజరు అయ్యారు. మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షలకు 224 మందికి ,185 మంది హాజరుకాగా 39మంది గైర్హాజరు అయ్యారు అని డా శ్రీనివాస రెడ్డి తెలిపారు.

పెదపూడి ఎంపీడీవోగా నరేంద్ర రెడ్డి

విశాలాంధ్ర - పెదపూడి : పెదపూడి నూతన ఎంపీడీవోగా నరేంద్ర రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇదే మండ లంలో పరిపాలనాధికారిగా ఆయన పనిచేశారు. ప్రస్తుత ఇంచార్జ్ ఎంపీడీవోగా ఉన్న ఎంఎస్ఎన్ రెడ్డి ఇవోపి ఆర్డిగా కొనసాగనున్నారు. ఈ సంద ర్భంగా నూతన ఎంపిడివో నరేంద్ర రెడ్డిని ఆహ్వానించి పులమాల, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎన్ రెడ్డి, పరిపాలనాధికారి శ్రీని వాస్, సీనియర్ అసిస్టెంట్ కె శ్రీనివాసరావు, టైపిస్ట్ బొడ్డు రామకృష్ణ ఉన్నారు.

డిప్యూటీ తహశీల్దార్‌గా సుబ్బరాజు

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు తాసిల్దార్ కార్యాలయానికి డిప్యూటీతహశీల్దార్‌గా తేతలి సుబ్బ రాజును, అలాగే మండల సర్వేయర్‌గా ప్రభావతిని ప్రభుత్వ బదిలీల్లో భాగంగా నియమించారని తహశీ ల్దార్ కేజే ప్రకాష్ బాబు సోమవారం తెలిపారు. మండ పేటలో మండల సివిల్ సప్లై అధికారిగా పనిచేసిన సుబ్బరాజు, ఆత్రేయపురం మండలంలో సర్వేయర్‌గా పనిచేసిన ప్రభావతి సాధారణ బదిలీలలో భాగంగా ఆలమూరు కార్యాలయానికి వచ్చినట్లు తెలిపారు. వారు విధులలో జాయిన్ అయినట్లు వెల్లడించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పలుసేవలు అందిస్తామని హామీ ఇచ్చారు.

చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర - గండేపల్లి : మండలం మురారి గ్రామం హరిజన పేటలో సోమవారం బేటీ బచావో భేటీ పడావో అవ గాహన కార్యక్రమం ఎలిసిపిఎస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి దుర్గారాణి విచ్చేశారు. ఆమె మాట్లాడుతూ బాలబాలికలకు బాలల హక్కులు, లైంగిక వేధింపులు, బాలల చట్టాలు, మంచి స్పర్శ చెడు స్పర్శ, బాలల హెల్ప్ లైన్ 1098 గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పి వెంకటలక్ష్మి, ఎల్సిడిఎస్ సిబ్బంది. కరుణకుమారి, అనంతలక్ష్మి, సుజాత, ఆశా వర్కర్ జ్యోతి, హెల్పర్స్ విమల, శ్యామల, సిబ్బంది పాల్గొన్నారు.

అభిమాని పాదయాత్రకు ఎమ్మెల్యే మద్దతు

విశాలాంధ్ర - రావులపాలెం : తన విజయం కోసం మొక్కును తీర్చుకు నేందుకు జొన్నాడ నుండి శ్రీశైల క్షేత్రానికి పాదయాత్ర చేస్తున్న భావన శ్రీనివాస్, నెకంటి వీరేంద్రలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కలిసి మద్దతు తెలిపి పాదయాత్రను ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ఆకుల రామకృష్ణ, బండారు సందీప్, బండారు సంజీవ్, తాడి శ్రీనివాస్ రెడ్డి, గొడవర్తి బాబీ ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దివ్యాంగులకు రుణాలు ఇవ్వాలి : ఎమ్మెల్యే జ్యోతుల

విశాలాంధ్ర - జగ్గంపేట : దివ్యాంగులు చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా ఎదిగేందుకు సహాయ సంచాలకులు రుణాలను ఇప్పించాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కోరారు. స్థానిక పాత పోలీసు స్టేషన్ ఆవరణంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అలిమ్కో సంస్థ సహకారంతో నియోజకవర్గంలోని 356 మంది దివ్యంగ లబ్దిదారులకు అందించిన 550 వివిధ ఉపకరణాలను ఎమ్మెల్యే నెహ్రూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ, సిఎం చంద్రబాబు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో దివ్యాంగుల సాధికారతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గత ఆగస్టు 3వ తేదీన దివ్యాంగుల ఉపకరణాల గుర్తింపు శిబిరం నిర్వహించి, అక్టోబర్

7వ తేదీన పంపిణీ చేయడం అంటే సామాన్యమైన విషయం కాదన్నారు. దీనికి సహకరించిన అలిమ్కో సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు. చంద్రబాబు దివ్యాంగులను విభిన్న ప్రతిభావంతులుగా గుర్తించి దానికి ఒక కమిటీ వేసి ఆ కమిటీ జిల్లా అధ్యక్షు డిగా మండపాక అప్పన్న దొరను నియమించా రన్నారు. ఉమా మనో వికాస కేంద్రం పెద్దిరెడ్డి దివ్యాంగులకు జగ్గంపేటలో వృత్తి విద్య శిక్షణ నైపుణ్యం కేంద్రం ఏర్పాటు చేయాలని, దానికి కావల సిన అన్ని వసతులు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచాల కులు లక్ష్మణరావు, జెడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి, జగ్గంపేట, కిర్లంపూడి ఎంపిపిలు అత్తులూరి నాగ బాబు, తోట రవి, టిడిపి నాయకులు కొర్పు లచ్చ య్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, అడ బాల వెంకటేశ్వరరావు, నాలుగు మండలాల సర్పం చులు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు పంచా యతీ సెక్రెటరీలు, జిల్లా విభిన్న ప్రతిభావంతుల సిఆర్‌టి శ్రీరామ్, యు రాజు, అలిమ్కో, ఉమా మనో వికాస కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

వలంటీర్ల సమస్యలను పరిష్కరించాలి

ప్రజా ఫిర్యాదుల వ్యవస్థలో వినతి

విశాలాంధ్ర - జగ్గంపేట : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జగ్గంపేట మండలంలోని వలంటీర్లు సోమవారం ప్రజా ఫిర్యా దుల పరిష్కారంలో వినతి పత్రాన్ని అందజేశారు. తొలుతగా తహసీల్దార్ కార్యాలయం అవరణంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదుపరి తహసీల్దార్ జివిఆర్ రమేష్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తమని విధుల్లోకి తీసుకుని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ. 10 వేలు గౌరవ వేతనం చెల్లించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించా లన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వలంటీర్లు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహన కల్పించండి : ఆర్డీఓ శ్రీరమణి

విశాలాంధ్ర - పెద్దాపురం : గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టం పై ప్రజలకు మరింత అవగా హన కల్పించాలని ఆర్డీఓ శ్రీరమణి ఆదే శించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయ ఛాంబర్‌లో సోమవారం డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ సరిత అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలను లింగ నిర్ధారణ పరీక్షలకు ఉపయోగించడం చట్టరీత్యా నేరమ న్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆర్డీఓ హెచ్చరించారు. డాక్టర్ సరిత మాట్లాడుతూ పెద్దాపురం డివిజన్‌లో స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్, రెన్యూవల్, డెకాయ్ ఆపరేషన్లు ఆకస్మిక తనిఖీలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ అనూపారాయ్, నిహారిక,అనూష, న్యాయవాదులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులపై ప్రభుత్వానికి చిన్నచూపు

విశాలాంధ్ర - ఏలేశ్వ రం : ఆర్టీసీ కార్మికులపై ప్రభుత్వం చూపుతున్నది సవతి తల్లి ప్రేమని సీపీఐ (ఎంఎల్) వినోద్ మిశ్రా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొం రెడ్డి గణేష్ అన్నారు. ఆరు రోజు లుగా ఏలేశ్వరం డిపో కండక్టర్ ఎస్ఎస్‌రావు సస్పెన్షన్ ఎత్తివేయాలని అన్ని సంఘాలు కలిసి చేస్తున్న ధర్నాకు ఆయన తన సంఘ కార్యకర్తలతో వచ్చి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భం గా గణేష్ మాట్లాడుతూ ఆరు రోజులుగా పోరాడుతున్నా ప్రభుత్వం కనీసం చర్చలకు పిలవకపోవడం దురదృష్టకరమన్నారు. వెంటనే సస్పెండ్ చేసిన ఆర్టీసీ కండ క్టర్ ఎస్ఎస్ రావును విధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్, ఎన్ఎంయు, యునైటెడ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

ఎరువుల విభాగంలో విద్యార్థులకు శిక్షణ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠ శాల పదోవ తరగతి విద్యార్థులకు వృత్తి నైపు ణ్య విద్యకోర్స్ ఎరువుల విభా గంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం వెన్నా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు మాట్లాడుతూ వృత్తి విద్య కోర్సుల్లో భాగంగా స్థానిక కోరమండల్ గ్రోమోర్ లిమిటెడ్ ఎరువుల విభాగంలో వ్యవసాయానికి సంబం ధించిన విభా గంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు ఆయన అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు వృత్తి విద్యా కోర్సుల్లో కూడా అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ శిక్షకుడు డి శివాజీ, విద్యా ర్థులు శల నాగ సంతోష్, గణేష్, మణికంఠ, లోవ గణేష్ పాల్గొన్నారు.

వరి పంటకు ఎండు ఆకు తెగులు

ఆందోళనలో రైతులు

విశాలాంధ్ర - గండేపల్లి : ప్రస్తుత పరిస్థితుల్లో వరి పంటకు ఎండు ఆకు తెగులు సోకుతుందని దానివల్ల పంట మొత్తం నాశనం అవుతుందని మం డలానికి చెందిన రైతులు వాపోతున్నారు. ఈ విష యంపై మండల వ్యవసాయ అధికారి సద్గురు మూర్తి మాట్లాడుతూ ప్రస్తుతం గండేపల్లి మండలం లో 6,700 ఎకరాల్లో వరి పంట సాగు అవుతుంది. అందులో సన్న రకాలైన బిపిటి 5204, ప్రైవేటు వెరైటీ సిరి (11 79) రకంను రైతులు సుమారుగా 85% సాగు చేస్తు న్నారు. ప్రస్తుత వాతావ రణం ద ృష్ట్యా అనగా మధ్యంతర వర్షాలు, వేడి ఉష్ణోగ్రతల వల్ల వాతావరణం అనుకూ లించక ఎండు ఆకు తెగులు ఉధృతి ఎక్కువగా ఉంది. ఈ తెగులు ఎక్కు వగా చెట్లు నీడ ఉన్న వరి పంట పై పడటం వల్ల ఆ ప్రాంతమంతా ఎక్కువగా విస్తరిస్తోంది. దీని నివా రణ కొరకు రైతులు, నీటి వసతి ఉన్న పొలాల్లో పాతనీరు తీసేసి 24 గంటలు తర్వాత మళ్లీ కొత్త నీరు పెట్టుకోవాలి. అలాగే పైపాటుగా ఎకరాకు 25 కేజీల పొటాషియం చల్లాలి. అలాగే ఎకరాకు 1 కేజీ సూడోమోనాసనం 100 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. పిచికారి అనంతరం కనీసం 5 రోజుల వరకు ఎటువంటి రసాయనిక ఎరువులు, పురుగు మందులు చల్లకూడదు. ఈ విధంగా చేయడం వల్ల ఎండు ఆకు తెగులును నివారిం చవచ్చు అని మండల వ్యవసాయ అధికారి ఎస్ సద్గురు మూర్తి తెలిపారు.

తలారి శివ, కౌలు రైతు మల్లేపల్లి గ్రామం గండేపల్లి మండలం : నేను సిరి సన్న రకం 14 ఎకరాల్లో వరి పంట సాగు చేశాను. ఎకరాకు యజ మానికి 38 వేల రూపాయలు చిత్తు చెల్లించాలి. ఈ సంవత్సరం వరి పంటకు ఎండు ఆకు తెగులు రావడం వల్ల పంట మొత్తం నాశనం అయిపో యింది. ఏం చేయాలో తెలియని దిక్కుతోచని పరి స్థితుల్లో ఉన్నాము. మా గ్రామంలో మొత్తం సిరి సన్న రకము 250 ఎకరాల్లో సాగు చేస్తే మొత్తం ఈ తెగులు బారిన పడి పంట నాశనం అయిపో యింది. పంట చేతికి అందుతుందన్న సమయంలో ఇలా జరిగింది. దీనివల్ల చాలా నష్టపోయాం. ప్రభుత్వ అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని కోరుకుంటున్నాం.

ఆన్న క్యాంటీన్‌లో ఆహారం పంపిణీ

విశాలాంధ్ర - జగ్గంపేట : స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌లో టిడిపి నాయకులు సోమవారం పేదలకు ఆహారాన్ని పంపిణీ చేశారు. మండలంలోని సీతానగరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుల సహాయంతో ఈ అన్న క్యాంటీన్ నిర్వహించి పేదలకు ఆహారాన్ని పేదలకు వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పిలుపుమేరకు అన్న క్యాంటీన్‌కు సహాయాన్ని అందించామన్నారు. ఈ కార్యక్రమంలో సీతానగరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాడపల్లి వెంకటేశ్వర స్వామికి విరాళం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నూతన అన్న ప్రసాద భవన నిర్మాణానికి దాతలు భారీ విరాళం సమర్పించారు. రాజమండ్రీ పట్టణం బొమ్మూరు వాస్తవ్యులు మత్సేటి శివ సత్య వతి దంపతులు రూ.50,000 విరాళంగా అందజేసారు. ఈ సందర్భంగా వారికి దేవస్థానం నల్లం చక్రధరరావు, డిప్యూటీ కమిషనర్, శ్రీనివాస్ సూపరింటెంట్, అర్చకులు, సిబ్బందిస్వామి చిత్రపటాలు ఇచ్చి అభినందించారు.

అవినీతిపై ధర్మసేన పోరాటం

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లాతో పాటు నగరంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతుందని, ప్రతీ పనికి ఒక ధర పెట్టి సంబధిత అధికారులు వసూలు చేస్తున్నారని, వీరి వ్యవహారం గురించి ఆ కార్యాలయాల్లో వివిధ అధికారుల ఫోన్ నెంబర్లతో పాటు అక్రమాలను తెలియజేసే విధంగా ఆ ప్రదేశాల్లో స్టిక్కర్లను ఏర్పాటు చేస్తామని ధర్మసేన సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు జానపాముల నాగబాబు సోమవారం కాకినాడలో ఒక వీడియో విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని అటువంటి ప్రభుత్వంలో ప్రజలకు మేలైన సేవలు అందించాల్సిన అధికారులు తీసుకుంటున్న జీతానికి న్యాయం చేయకపోగా లంచంను డిమాండ్ చేస్తున్నారన్నారు. రెవెన్యూ, మున్సిపల్, రిజిస్ట్రర్, తూనికలు కొలతలు, పరిశ్రమలు, కాలుష్య నియంత్రణ వంటి శాఖల అధికారులు ప్రతీ పనికి ఒక ధర నిర్ణయించారని, అదేమని అడిగితే తాము లంచం ఇచ్చి ఉద్యోగంలో చేరామంటూ బహిరంగంగా చెప్తున్నారన్నారు. వారి వల్ల కాకినాడ నగరానికి చెడ్డ పేరు వస్తుందని అందువల్ల వారిపై చర్యలు తీసుకునే విధంగా స్టిక్కర్లను వారి సీట్ల వద్ద అంటిస్తామని నాగబాబు చెప్పారు. కాకినాడ ప్రాంతాల్లో గంజాయి, నాటు సారా, ఇతర మాదక ద్రవ్యాల వల్ల యువత పెడదోవ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల అక్రమాలు పెరిగాయని దానిపై జిల్లా పోలీసు అధికారులు దృష్టి సారించాలన్నారు. విజయదశమి తర్వాత అవినీతి అధికారులపై దృష్టి సారిస్తామని పోలీసు ఇతర శాఖల సమన్వయంతో లంచాలకు పాల్పడిన వారిని వారి కార్యాలయంలో స్టిక్కర్ అంటించి అవినీతి పరులను బహిర్గతపరుస్తామని చెప్పారు. అవినీతి నిర్మూలనకు, ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించేందుకు తాము చేస్తున్న ఈ ప్రయత్నానికి సహకరించాలని నాగబాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఉమ్మిడి వెంకట్రావు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : నియోజవర్గం కేంద్రమైన ప్రత్తిపాడు ఎస్సి పేటలో బిజెపి జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి వీధికి ప్రతి ఇంటింటికి తిరిగి సభ్యత్వ నమోదు చేయించారు. ప్రధాని మోడీ అందజేస్తున్న సంక్షేమ పథకాలు, అలాగే సభ్యత్వ నమోదు వల్ల ఉపయోగాలు గురించి మహిళలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మూరా నాగేంద్ర, కూరాకుల రాజా, దొంతంశెట్టి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నాలుగు వైపులా వివేకానంద పార్కు గేట్లు తెరవాలి

పౌరసంక్షేమ సంఘం విజ్ఞప్తి

విశాలాంధ్ర - కాకినాడ : ప్రతిష్టాత్మక వివేకానంద పార్కు ప్రధాన గేట్లు మూసి వుంచడం ప్రజాహిత విధానం కాదని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు నిరసన వ్యక్తం చేశారు. గాంధీనగర్ పార్కు నాలుగు వైపులా గేట్లు తెరిచి ప్రవేశం కల్పిస్తున్న రీతిగా వివేకానంద పార్కు ప్రధాన గేట్లు ఎందుకు తెరవడం లేదని ప్రశ్నించారు. జవహర్ వీధిలో స్వామి వివేకానంద కాంస్య విగ్రహం వద్ద ఏర్పాటైన పార్కు తొలి గేటు బాదం వారి వీధిలో కరెంటు ఆఫీస్ ప్రక్కన వున్న ప్రధాన గేటు తెరవకుండా సెక్యూరిటీ గార్డ్ సిబ్బంది లేరని ట్రాఫిక్ పోలీస్ ఆంక్షలని పేర్కొంటూ గత కరోనా లాక్ డౌన్ నుండి మూసి ఉంచడం మంచి పద్ధతి కాదన్నారు. వైఎస్ఆర్ స్కేటింగ్ గేటు ప్రయివే టు కాంట్రాక్ట్ నిర్వహణలో వున్నందున ఆ ఇరుకు మార్గంలో పార్కులో పలికి వెళ్లడం, రావడం కష్టతరమని చెబుతున్నా నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. పార్కు లోపలికి వెళ్ళిన వారు బయటకు రావాలంటే ప్రధాన గేట్లు పార్కు వేళల్లో తీసి ఉంచక పోవడం వలన నడక యాతన ఎక్కువ అవుతోందన్నారు. గత ప్రభుత్వంలోనూ ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనూ కార్పొరేషన్ అధికారుల తీరు నియంతృత్వంగా ఉండడం వలన ప్రజలకు మేలు జరగడం లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో దాఖలవుతున్న అర్జీల పట్ల సమాచారం గ్రహించి నగర ప్రగతికి కృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. బాదం వారి వీధిలో ఇరుకైన చిన్న గేటు ప్రవేశం మహిళలకు ఆకతాయిలతో ఇబ్బందికరంగా ఉందన్నారు. గేటు ఎంట్రీ ప్రదేశంలో పిల్లలు ఆడుకునే పరికారాలుండడం వలన పార్కు ప్రవేశ మార్గం సౌకర్యంగా లేదన్నారు. నిధుల లేమి సిబ్బంది కొరత పేరిట నగర పాలక సంస్థ పార్కు ప్రయోజనాలను దెబ్బతీయడం తగదని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు పేర్కొన్నారు.

పిఠాపురం అర్బన్ క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ బ్యాంకు చైర్‌పర్సన్‌గా చెల్లుబోయిన ప్రమీల

విశాలాంధ్ర - పిఠాపురం : పిఠాపురం అర్బన్ క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ బ్యాంకు చైర్పర్సన్‌గా చెల్లుబోయిన ప్రమీల నాగేశ్వరరావు, వైస్ చైర్మన్‌గా మేళం రామక ృష్ణ (టైల్స్ బాబీ), డైరెక్టర్లుగా అరిగెల ప్రసాద రావు, అద్దంకి వెంకట రమణ, బాలిపల్లి రామచంద్ర కుమార్ (రాంబాబు)లు సోమవారం ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికల అధికారి పి దుర్గా ప్రసాద్ విజయం సాధించిన ఐదుగురు సభ్యుల చేత ధృవీకరణ పత్రాలపై సంతకం చేయించారు. ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగిన ఎన్నికల్లో ఆమె 2వ వార్డు అభ్యర్థిగా పోటీ చేసి 138 ఓట్లతో విజయం సాధించారు. ఈ సందర్భంగా చెల్లుబోయిన ప్రమీల నాగేశ్వరరావు, మేళం రామకృష్ణ (టైల్స్ బాబీ), అరిగెల ప్రసాద రావు, అద్దంకి వెంకట రమణలను పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్, జనసేన తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు), జనసేన నాయకులు సూరవరపు సురేష్, శివ శంకర్, మార్నిడి రంగబాబు, చెల్లుబోయిన సతీష్, జ్యోతుల సతీష్, వెన్నపు చక్రధరరావు, ఓదూరి నాగేశ్వరావు, ఓదూరి కిషోర్, ఊటా ఆది విష్ణు(నాని బాబు), ఒగేటి మురళీ, దేవరపల్లి రామారావు కృతజ్ఞతలు తెలిపారు.

ఏపీ సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్‌గా తోట సుధీర్

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా నుండి ఏపీ సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపడుతున్న తోట సుధీర్ స్వగృహం నుండి భారీ కార్లు ర్యాలీతో విజయవాడ బయలుదేరి వెళ్లారు. విజయవాడ పౌర సరఫరాల కార్యాలయంలో తోట సుధీర్ చాంబర్లో రాష్ట్ర సివిల్ సప్లై, తూనికల కొలతలు శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా తోట సుదీర్‌ను శంఖవరం మండలం జనసేన పార్టీ యువ నాయకులు గొర్లి నాగేశ్వర రావు, తేటకాయల సాయి, అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి చిత్రపటమును బహుకరించి, శాలువాతో సత్కారించారు. ఈ సందర్భంగా జనసేన మండల యువ నాయకులు నాగేశ్వరరావు మాట్లాడుతూ తోట సుధీర్ కాకినాడ స్మార్ట్ సిటీ జనసేన పార్టీ అధ్యక్షులుగా పార్టీని అంచలం చెలుగా విస్తరిస్తూ జన సైనికులను వీర మహిళలను అనుసంధానం చేస్తూ, జనసేన పార్టీని అభివృద్ధి పథంలో నడిపిస్తూ రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్‌గా పదవి పొందడం చాలా సంతోషకరమైన విషయమని ఇలాంటి పదవులు భవిష్యత్తులో మరెన్నో అధిరోహించాలని నాగేశ్వరావు అభిప్రాయపడ్డారు.

రహదారుల సమస్యలు పరిష్కరించండి

కలెక్టర్‌కు కామన వినతి

విశాలాంధ్ర - కాకినాడ : మండపేట మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యలు పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్‌కు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ సభ్యులు కామన ప్రభాకరరావు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కామన మాట్లాడుతూ మండపేట నియోజక వర్గంలోనీ మండపేట నుండి దుళ్ల పోవు రోడ్డు గత 10 సంవత్సరంల నుండి పాడైపోయినదని వాపోయారు. ఈ రోడ్డు మీదుగా వెళ్లే ప్రయాణికులు చాలా మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రోడ్ పెద్ద పెద్ద గోతులతో భయం కరంగా ఉందని పేర్కొన్నారు. తక్షణం గ్రాంటును రిలీజ్ చేసి రోడ్స్ అండ్ బిల్డింగ్స్ డిపార్ట్మెంట్ వారికి తగిన ఆదేశాలు ఇచ్చి వెంటనే యుద్ధ ప్రాతిపదికన రోడ్డును నిర్మించాలని కలెక్టర్‌ను కామన డిమాండు చేశారు. మండపేట నుండి జొన్నాడ పోవు రోడ్డు కూడా బాగా పాడై పోయిందని పేర్కొన్నారు. తక్షణం ఆ రోడ్డును కూడా వేయాలని కలెక్టర్‌ను డిమాండు చేశారు.

అమలాపురం ట్రాన్స్‌కో డీఈఈపై గ్రీవెన్సులో పిర్యాదు

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం ట్రాన్స్ కో డీఈఈ మోకా రవికుమార్ ఆయన కుటుంబ సభ్యులు తనకు భర్త నుండి సంక్రమించిన 2 ఎకరాల భూమి కాజేసేందుకు కుట్ర చేసి ఎన్నిసార్లు గ్రీవెన్స్‌లో పిర్యాదు చేసినా పట్టాదారు పాస్ బుక్ రాకుండా అడ్డు కుంటున్నాడని కాట్రేనీకోన మండలం కంది బొజ్జావారి పేటకు చెందిన బొజ్జా విజయ సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో స్పందనలో పిర్యాదు చేశారు. అనంతరం కలెక్టరేట్ వద్ద విలేఖరులతో మాట్లాడారు. తన భర్త బొజ్జా భానుమూర్తి మరణించటంతో తనకు భర్త నుండి సంక్రమించిన సంపూర్ణ హక్కు భుక్తంలో వున్న 2 ఎకరాలు భూమిని కాజేసేందుకు తమ సరిహద్దులో వున్న మోకా రవి కుమార్ భార్య శిరీష ఆయన అన్న శ్రీనివాస్ ఇతర కుటుంబ సభ్యులు దౌర్జన్యంగా తమ భూమి సర్వే నంబర్ల భూమి వారి పాస్ బుక్‌లలో నమోదు చేయించటం వల్ల తనకు చెందిన భూమికి పట్టాదారు పాస్ బుక్ రాకుండా ట్రాన్స్ కో డిఇఇ మోకా రవికుమార్ అడ్డుపడి రెవెన్యూ సిబ్బందినీ లోబర్చుకుని పాస్ బుక్ రానివ్వడం లేదని బొజ్జా విజయ మీడియా ముందు కన్నీరు మున్నేరయ్యారు. కోట్లాది రూపాయలు అవినీతి సొమ్ము సంపాదించిన డిఇఇ రవికుమార్‌కి భయపడి మండల స్థాయి అధికారులు. తనకు న్యాయం చేయటం లేదనీ బొజ్జా విజయ కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు.

జిల్లా ఫొటోగ్రాఫర్స్ కార్యవర్గం ప్రమాణస్వీకారం



విశాలాంధ్ర - కొవ్వూరు : ఫొటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం తూర్పుగోదావరి జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కొవ్వూరు కిరణ్ స్టూడియో, వాకల రవి షాపులో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా చైర్మన్ మారదానికి రాము అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా ప.గో.జిల్లా అధ్యక్షులు షబ్బీర్ హాజరయ్యారు. గౌరవ అధ్యక్షులుగా పోకల రవి, అధ్యక్షులు గెల్లా రాజబాబు, ఉపాధ్యక్షులు మహేష్, కోశాధికారి చిర్రా సూర్య, పి.ఆర్.వోలుగా ఏ.బాలు ఎన్నికయ్యారు.

కొవ్వూరు-నందమూరు రహదారికి మరమ్మతులు చేయాలి

విశాలాంధ్ర- కొవ్వూరు: దొమ్మేరు కనకదుర్గ గుడి నుండి నందమూరు గ్రామంకి వెళ్ళే రహదారి చాలా దారుణంగా పాడయ్యాయని, చాలా చోట్ల గుంతలుపడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని దొమ్మేరు తెలుగుదేశం నాయకులు కెవికె రంగరావు అన్నారు. సోమవారం నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో కెవికె రంగరావు దొమ్మేరు నుండి నందమూరు గ్రామానికి రోడ్లు వేయాలని కొవ్వూరు ఆర్‌డివో రాణి సుస్మితకి వినతపత్రం అందజేశారు. ఈ రహదారిలో ప్రయాణించే వాహనాలు ప్రమాదానికి గురయ్యి ప్రజలకు ప్రమాదం జరుగుతుందని, ఈ రహదారి ద్వారా నిత్యం అనేక గ్రామాల ప్రజలు ప్రయాణిస్తూ ఉంటారని ఇరు పక్కల వ్యవసాయ పొలాలు కలవు. రైతులు తమ ఉత్పత్తులను మార్కెట్‌కు ఈ రహదారి ద్వారా తరలిస్తారు. దొమ్మేరు నుండి సుమారు ఒక కిలోమీటరు నేషనల్ హైవే వరకు చాలా దారుణంగా ఉంది. రహదారికి ఇరువైపులా వృక్షాలు పెరిగి రహదారి మీదకు వచ్చి ఇబ్బందిగా ఉన్నాయి. ఈ రహదారి రైతులకు, ప్రజలకు చాలా అవసరం. కావున ప్రభుత్వం వారు ఈ రహదారి గుంటలు పూడ్చి మరమ్మత్తులు చేయాలని కెవికె రంగరావు విజ్ఞప్తి చేసారు.

ప్రజా జీవనానికి రహదారులే కీలకం

- అన్ని రోడ్లు త్వరితగతిన బాగు చేయాలి
- ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

విశాలాంధ్ర - సీతానగరం: సీతానగరం మండలం ప్రధాన రహదారికి ప్రాధాన్యత కల్పిస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని రహదారుల మరమత్తులు త్వరితగతిని చేపట్టాలని రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. సోమవారం ఆర్‌అండ్‌బి అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ప్రజా జీవనానికి రహదారులే కీలకమని రహదారుల భద్రత ప్రజల భద్రతతో సమానమని అన్నారు. సీతానగరం రహదారి పనులను సమీక్షించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలో ఎక్కడెక్కడ రోడ్లు మరమ్మత్తులు చేయాలో ఇప్పటికే వాటిని గుర్తించామన్నారు. కాబట్టి ఆ పనులన్నీ వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లపై సౌకర్యవంతమైన సురక్షితమైన ప్రయాణాలు జరగాలంటే మెరుగైన రోడ్లు ఉండాలని సూచించారు. అధికారులంతా అలసత్వాన్ని వీడి రోడ్ల మరమ్మతుత్తలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ వీరన్న బాబు, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

రాజానగరం ఏపీఎంగా సునీత

విశాలాంధ్ర - రాజానగరం : రాజానగరం ఐకేపీ ఏపీఎంగా జి.సునీత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె గోకవరం మండలం ఏపీఎం విధులు నిర్వహించి రాజానగరం మండలం ఏపీఎంగా సాధారణ బదిలీల్లో ఇక్కడికి వచ్చారు. అదే విధంగా ఇప్పటి వరకు సేవలందించిన ఏపీఎం కె.హేమ నాగలక్ష్మి రాజమహేంద్రవరం గ్రామీణానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏపీఎంకి కార్యాలయం సిబ్బంది ఘన స్వాగతం పలికారు. హేమ నాగలక్ష్మి బదిలీ విషయం తెలుసుకున్న పలువురు డ్వాక్రా సంఘం మహిళలు విశాలాంధ్రతో మాట్లాడుతూ ఏపీఎంగా హేమ నాగలక్ష్మి తమ సంఘాలు ఆర్థిక అభివృద్ధి కోసం అందించిన సేవలు, ఆవిడ తమపట్ల నడుచుకొనే విధానం హర్షనీయమని, ఎప్పటికీ ఆవిడను మర్చిపోలేని తెలిపారు.

పరిపాలన, అభివృద్ధిపై శిక్షణ

విశాలాంధ్ర- సీతానగరం: మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిడిఓ ఎమ్.భారతి, ఈఓపి భారతి, ఈ.ఓపి ఆర్డి కె.వి.ఎస్.ఎస్‌మూర్తి ఆర్డబ్ల్యూ ఎస్ఏఈ ప్రకాష్ ఆధ్వర్యంలో రెండు రోజులు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో భారతి మాట్లాడుతూ ఈ శిక్షణలో పంచాయతీలను పరిపాలన విభాగంపై అధికారులకు పంచాయతీ సర్పంచ్లు, ఉపసర్పంచ్‌లుకు అవగాహన కల్పించారు.

చెత్త శుద్ధి కార్యక్రమంపై మంత్రిని కలిసిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు

విశాలాంధ్ర - పెరవలి : క్లీన్ పెరవలి, గ్రీన్ పెరవలి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన పెరవలి గ్రామంలో పెరవలి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చెత్తను శుభ్రం చేసే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి తాను అండగా ఉంటానని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగులకు ప్రత్యామ్నాయంగా డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక మంత్రి కందుల దుర్గేష్ ఫొటోలతో కూడిన 2వేల బ్యాగులను గ్రామంలోని ఇంటింటికి పంచిపెట్టే కార్యక్రమం చేపట్టామని దానికి ముఖ్య అతిధిగా కందుల దుర్గేష్‌ను ఆహ్వానించారు.

శ్యామలాదేవికి డొక్కా సీతమ్మ ఇన్స్‌ప్రేషన్ అవార్డు

విశాలాంధ్ర- దేవరపల్లి: దేవరపల్లి మండలం కృష్ణం పాలెం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు గుదే శ్యామలాదేవికి డొక్కా సీతమ్మ ఇన్సిరేషన్ అవార్డు లభించింది. డొక్కా సీతమ్మ 183వ జయంతిని పురస్కరించుకొని వర్ధదార ఆర్గనైజేషన్ కాకినాడ వారు శ్యామలాదేవిని అవార్డుకు ఎంపిక చేశారు. కాకినాడలో సత్కల వాహినీలో జరిగిన కార్యక్రమంలో శ్యామలాదేవి అవార్డు అందుకున్నారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజి వనమాడి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ, డొక్కా సీతమ్మ ఐదోతరం వారసుడు డొక్కా భీమ వెంకట సత్య కామేశ్వరరావు, వర్ధదార హెల్త్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు ఎన్‌బిమానస తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మహాచండి హోమంలో 'సత్తి' దంపతులు

విశాలాంధ్ర-బిక్కవోలు: దేవి నవ రాత్రులు పురస్కరించుకుని అనపర్తి శ్రీ వీరుళ్ళమ్మ త్రిశక్తి పీఠంలో మహాచండి హోమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, ఆదిలక్ష్మీ దంప తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడపాటి వెంకట రమణారెడ్డి, సత్తి రామాండ్డి, శివ శంకర్‌రెడ్డి ఆలయకమిటి సభ్యులు, భవానీలు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - ఆలమూరు : ప్రతీ ఒక్కరు రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన కలిగి ఉండాలని రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్ తెలి పారు. ఆయన నేతృత్వంలో స్థానిక ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో సోమవారం ఆలమూరు మండలంలోని జొన్నాడ సెంటర్ వద్ద వాహన డ్రైవర్లకు రోడ్డు భద్రత పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌరులందరూ రోడ్డు భద్రతా నియమాలకు కట్టుబడినప్పుడే ప్రమాదాలను అరికట్టవచ్చని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేకంగా చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తాడి శ్రీనివాస్ రెడ్డి (బట్టి శ్రీను), గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబి), పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలదుర్గమ్మ ఆలయంలో తులాభార కార్యక్రమం

విశాలాంధ్ర- దేవరపల్లి : దేవరపల్లి బాలదుర్గమ్మ ఆలయంలో సోమవారం తులాభార కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. కొయ్యలగూడెం గ్రామానికి చెందిన కొల్లూరి సుబ్బారావు, కృష్ణ లతా దంప తుల కుమార్తె వైష్ణవికి పట్టిక బెల్లంతో తులాభారం నిర్వహించారు. అంతకుముందు అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెలగా సాంబశివరావు దంపతులు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పైడికొండల సత్యనారాయణ, కామిశెట్టి దుర్గారావు , కామిశెట్టి మంగ, గారపాటి అప్పారావు, పైడికొండల వెంకటేశ్వరరావు, పిన్నమణి వెంకటకృష్ణ , మాతు సీత, కామిశెట్టి ధర్మయ్య, భక్తులు పాల్గొన్నారు.

ఆరో తరగతి దరఖాస్తుల సవరణకు నేడు, రేపు గడువు

విశాలాంధ్ర - పెద్దాపురం : పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26వ ఏడాది ఆరవ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు వారి తప్పులను సవరణ చేసుకునేందుకు ఈ నెల 8, 9 తేదీల్లో గడువు ఇచ్చినట్టు విద్యాలయ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ రామకృష్ణయ్య తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఆరవ తరగతి కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాలోని 43 మండలాల నుంచి ప్రభుత్వ, గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పరీక్షలకు అర్హులన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తులు తప్పులు ఉంటే సవరణ చేసుకునే వీలు కల్పించామన్నారు. రెండు రోజులు పాటు వెబ్సైట్ ఆన్‌లైన్ ఉంటుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రామకృష్ణయ్య కోరారు.

శారీరక దారుఢ్యానికి క్రీడలు దోహదం

రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్

విశాలాంధ్ర- రాజానగరం: విద్యార్థుల శారీరక దారుఢ్యానికి సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి, క్రీడలు ఎంతో దోహదపడతాయని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మండలంలోని దివాన్‌చెరువు గ్రామంలోని శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌ప్రాంగణంలో మూడు రోజులు పాటు జరగనున్న అండర్ -17 బాలుర విభాగం 68వ రాష్ట్ర అంతర్ జిల్లాల హ్యాండ్‌బాల్ ఛాంపియన్ షిప్ క్రీడా పోటీలను మంత్రి కందుల దుర్గేష్, రాజానగరం రాజమహేంద్రవరం గ్రామీణ ఎమ్మెల్యేలు బత్తుల బల రామకృష్ణ, గోరంట్ల బుచ్చయ్య చౌదరి సంయుక్తం గా క్రీగా కాగడా వెలిగించి. క్రీడా పతకాలు ఆవిష్కరించి క్రీడా పోటీలు ప్రారంభించారు. దీనిలో భాగంగా క్రీడా కారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థి దశలో ప్రతి ఒక్కరు క్రీడల పట్ల నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. హ్యాండ్‌బాల్ అద్భుతమైన క్రీడని ఈ ప్రాంతంలో అంత ప్రాచు ర్యంలో లేని ఈ క్రీడను నేడు రాష్ట్ర స్థాయి పోటీలో అందరికీ తెలిసే విధంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. శాసన సభ్యులు సభాధ్యక్షులు బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ టోర్నమెంట్ రాజానగరం నియోజకవర్గం లో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థి దశలో ప్రతి ఒక్కరు క్రీడలు పట్ల విద్యార్థులు తమ నైపుణ్యాన్ని పెంపొందిచుకోవడం ద్వారా మానసికమైన పురోగతితో ఉత్తమమైన విద్యార్థులుగా రాణిస్తారన్నారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ క్రీడాకారులు తమ ప్రతిభ నైపుణ్యాలతో రాష్ట్ర, దేశ స్థాయిలో ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. ప్రథమ స్థానంలో రాష్ట్రాన్ని నిలిపే విధంగా యువత ప్రతిభా నైపుణ్యాలుతో క్రీడల పట్ల ప్రదర్శించాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రీడా ప్రాంగణాలని ఏర్పాటు చేయడంతో పాటు ఆఫ్రో ఏషియన్ క్రీడలకు వేదికనిచ్చారన్నారు. శ్రీ ప్రకాష్ విద్యాసంస్థలు అదినేత సి. హెచ్. విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ క్రీడా పోటీలకు నిర్వహణకు తమ పాఠశాల వేదికగా నిలవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ అదినేత విజయ ప్రకాషం ఫిజికలం డైరెక్టర్లు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత గడువులోగా వినతులు పరిష్కరించాలి : జేసీ

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో(పీజీ ఆర్ఎస్) అందిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కారించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్ భావనా, డీఆర్వో డా డి తిప్పేనాయక్, సీపీవో పీ త్రినాథ్, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, డీపీఎం ఎస్డీసీ లావణ్య లతో కలిసి హాజరై, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధి కారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకా శాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివ రాలు ఆన్‌లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం- 383 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమ వారం ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో వివిధ శాఖలకు అందిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఎప్పటి కప్పుడు పరిష్కరించిన అర్జీల వివరాలు ఆన్ లైన్‌లో నమోదు చేయాలని జేసీ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలి

విశాలాంధ్ర - కాకినాడ : డయల్‌యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీలను సకాలంలో పరిష్కరించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి సుమారు తొమ్మిది మంది ఫోన్ చేసి తమ సమస్యలను అధికారులకు వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో కమిషనర్ భావన నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా విని పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ ఇలా పలు సమస్యలపై సుమారు 35 వరకు అర్జీలు అందాయి. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ టీకే సుధాకర్, డిప్యూటీ కమిషనర్ మనోహర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, మేనేజర్ శిరీష్, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని నూతన బస్సులకు కృషి

ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర- కొవ్వూరు: సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందిరి పైన ఉందని శుభప్రదమైన సుఖవంతమైన ప్రయాణానికి ప్రజలు ఆర్టీసీ బస్సును వినియోగించుకోవాలని కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఎమ్మేల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు నూతన బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొవ్వూరు డిపోలో బస్సుల కొరత ఉందని కొత్త బస్సులను అందించాలని ఆర్టీసీ మంత్రివర్యులను కోరగా 5 బస్సులను ఇస్తామని మాట ఇచ్చారని, ఇప్పటికే కొవ్వూరు ఆర్టీసీ డిపోకు రెండు బస్సులను ఇచ్చారని , మరిన్నీ నూతన బస్సులను కొవ్వూరు డిపోకు తీసుకురావడంలో కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఆర్టీసీ డిపో మేనేజరు వైవివిఎన్ కుమార్, కొవ్వూరు టిడిపి ద్విసభ్య కమిటి సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, సూరపనేని చిన్న, కొవ్వూరు టిడిపి అధ్యక్షులు దాయన రామకృష్ణ, ఆళ్ల హరిబాబు పెనుమాక జయరాజు టివి రామారావు, దేగల రాము, మురళీ కృష్ణ, బొంతా శ్యామ్ రవి ప్రకాష్, కొప్పాక విజయకుమార్ , ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్‌కి రూ.10 లక్షల ఎంపీ నిధులు

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం ప్రెస్ క్లబ్ అభివృద్ధి పనులకు 10 లక్షలు మంజూరు చేస్తూ అమలాపురం మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేయటం అమలాపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండేపూడి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మాజీ ఎంపీ చింతా అనూరాధ గతంలో కేటాయించిన రూ. 10 లక్షలు మున్సిపల్ తీర్మానం జరగకుండా కొం దరు అడ్డుపడ్డారని నూతన ఎంపీ గంటి హరీష్ మాధుర్ దృష్టికి తీసుకురాగా ఆయన కమిషనర్‌కు వెంటనే లెటర్ రాసి ప్రెస్ క్లబ్ అంశాన్ని వెంటనే తీర్మానానికి తీసుకురావాలని చెప్పారని దానితో సోమవారం కౌన్సిల్ దృష్టికి తీసుకురాగా వెంటనే వైసిపి, టిడిపి, జనసేన సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారని సత్యనారాయణ తెలిపారు. ఎమ్మెల్యే ఆయితా బత్తుల ఆనందరావు, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ రావు, బొమ్మీ ఇజ్రాయిల్, చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, కమీషనర్ రాజు, వైసిపి, టిడిపి, జనసేన కౌన్సిలర్స్‌కి సత్యనారాయణ ధన్యవాదాలు తెలిపారు.

గిరిజనులను గాలికి వదిలేశారు..!

విశాలాంధ్ర-కుక్కునూరు: కుక్కునూరు మండల ఏజెన్సీలోని గిరిజనులను ప్రభుత్వం గాలికివదిలివేశారని సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య ఆరోపించారు. మండలం లోని బండారిగూడెంలో సోమవారం శాఖా కార్యదర్శి మడకం ఇరమయ్య అధ్యక్షతన శాఖా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చైతన్య మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో సమస్యలు తిష్ట వేశాయని గిరిజనులను ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని వాపోయారు. గిరిజన గ్రామాల్లో రహదారులు, తాగునీటి,విద్య, వైద్యం వంటి మౌలిక వసతులు కల్పిం చడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. ప్రధానంగా బండారి గూడెం గుంపులో రోడ్డు మార్గం లేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని, అత్యవసర పరిస్థితుల్లో గ్రామం నుంచి బయటకు రావాలంటే గిరిజనులు నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాగా అక్కడ పాకలో పాఠశాల నిర్వహిస్తున్నారని ఉరుములు,మెరుపులు, వర్షాల కారణంగా పాక కూలిపోయి పిల్లలకు ప్రాణాలకు రక్షణ లేకుండా పోయే అవకాశం ఉందని ఆగ్రహం. ప్రతి గిరిజన గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యులకు గుదిబండలా మారాయన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచిన ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించి సామాన్య ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా శ్యామల,కార్యదర్శి మన్నవ యామిని,కుక్కునూరు మండల కార్యదర్శి మైసాక్షి,వెంకటాచారి,జిల్లా సమితి సభ్యులు కురాకుల బాబూరావు,మడకం నవీన్, నందయ్య తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపీట

ఏలూరు ఏఎస్పీగా సూర్యచంద్రరావు

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపీట వేయడంతో పాటు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతను ఇస్తానని ఏలూరు జిల్లా అదనపు ఏఎస్పీ నక్కా సూర్యచంద్ర రావు చెప్పారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఏలూరు జిల్లా అదనపు ఎస్పీగా సూర్యచంద్రరావును ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు సోమవారం ఆయన ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో అదనపు ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఏలూరు రేంజ్ ఐజి జివిజి.అశోక్‌కుమార్, ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చం అందించారు. సూర్య చంద్రరావు గతంలో ఏలూరు టూ టౌన్, సిసిఎస్ సిఐగా పనిచేశారు. తదానంతరం డిఎస్పీగా పదోన్నతి పొంది చిత్తూరు జిల్లా రైల్వే డీఎస్పీగా విధులు నిర్వర్తించి విజ యవాడలో సౌత్ జోన్ ఏసీపీగా పనిచేశారు. తర్వాత ఏఎస్పీగా పదోన్నతి పొంది పార్వతీపురం ప్రాంతంలో పనిచేసి గిరిజనులకు సమాజం పట్ల అవగాహన కల్పించడంతో పాటు సన్నిహితులుగా పేరు సంపాదించారు. ఆ తర్వాత ఏలూరు జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌బ్యూరో ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టి గత రెండు సంవత్స రాలుగా ఏలూరు జిల్లాలోని పనిచేస్తూ ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో శాంతి భద్రతల విభాగం జిల్లా అదనపు ఎస్పీగా బదిలీపై వచ్చారు.

బండారు వీరాభిమాని శ్రీశైలానికి పాదయాత్ర

విశాలాంధ్ర - ఆలమూరు : రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి వచ్చి కొత్తపేట నియోజక వర్గంలో బండారు సత్యానందరావు ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపడితే ఆలమూరు మండలంలోని జొన్నాడ నుంచి శ్రీశైలం వరకు పాదయాత్రగా వచ్చి మొక్కులు తీర్చుకుంటానని గ్రామానికి చెందిన బండారు వీరాభిమానైన భావన శ్రీనివాస్ గతంలో మొక్కుకున్నారు. ఈ క్రమంలో తాను అనుకున్నది జరగడంతో సోమవారం పాదయాత్రగా బయలు దేరారు. ముందుగా గ్రామ టీడీపీ నాయకులు తాడి శ్రీనివాస్ రెడ్డి (బట్టి శ్రీను), గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబి) ఆధ్వర్యంలో గౌతమి గోదావరి నది చెంతన ఉన్న శివాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, రాష్ట్ర టీడీపీ తెలుగు అధికార ప్రతినిధి ఆకుల రామకృష్ణ, యువనేతలు బండారు కృష్ణ సందీప్, బండారు సంజీవులు ముఖ్య అతిథులుగా పాల్గొని పూజలు నిర్వహించి అనంతరం జెండాను ఊపి పాదయాత్రను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పరమశివుని ఆశీస్సులతో పాదయాత్ర దిగ్విజయం కావాలని వేడుకుంటున్నామన్నారు. భావన శ్రీనివాసు మాట్లాడుతూ 470 కిలోమీటర్ల పాదయాత్రను 20 రోజులపాటు కొనసాగిస్తానని శ్రీశైలంలో స్వామివారిని దర్శించుకున్న అనంతరం పాదయాత్ర ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిపల్లి సతీష్ కుమార్, ఈదల నల్ల బాబు, సలాది నాగేశ్వరరావు, రామానుజుల శేషగిరిరావు, కొత్తపల్లి కృష్ణ, పామర్తి శ్రీనివాస్, కప్పల సునీల్ కుమార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబా ఆలయాలపై దాడులు హేయమైన చర్య

విశాలాంధ్ర - కాకినాడ : ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలో సాయిబాబా ఆలయాలపై జరుగుతున్న దాడులు హేయనీయ చర్య అని బాబా భక్తుడు చోడిశెట్టి కాశీ విశ్వేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా ఆలయాలపై దాడులు సరికావంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కాకినాడలో ఉన్న కెమిస్ట్రీ అసోసియేషన్ భవన్లో చోడిశెట్టి సాయిబాబా భక్తులతో కలిసి విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయిబాబా భక్తులు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నారని ఆయన్ని ఒక మార్గదర్శిగా చేసుకుని ఒక గురువుగా ఎవరికి తోచిన విధంగా కొలుస్తున్నారన్నారు. విదేశాల్లో భక్తి శ్రద్ధలతో ఆయన్ని పూజిస్తుంటే మనదేశంలో హిందూ ధర్మం పాటిస్తున్నామని చెప్పుకునే ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలో సాయి ఆలయాలపై జరుగుతున్న దాడులను ఖండించకపోవడం సాయి భక్తులుగా తీవ్ర ఆవేదనకు గురవుతున్నామని వెల్లడించారు. ఈ సమావేశంలో బాబా భక్తులు కోలా నరసింగరావు, కుమానపల్లి వెంకట సుబ్బారావు, ముమ్మిడి సత్తిబాబు, గొల్లపల్లి పెద్దకాపు, దామిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న కూర'గాయల' ధరలు

> అకాల వర్షాలతో అతలాకుతలమైన ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మరొక్క కూరగాయల ధరలతో ప్రజలపై పెనుభారం పడింది. దీంతో ప్రజలు కూరగాయల ధరలు ఆకాశనంటుతున్నాయి. ఒకవైపు కూరగాయల ధరలు, మరో వైపు నిత్యావసరాలు ఉల్లి, టమోటా, నూనె ధరలు పెరగడంతోపేద, మధ్య తరగతి ప్రజలు సరుకులు కొనాలంటేనే కన్నీరు పెట్టుకునే పరిస్థితి నెలకొంది.
>
> - విశాలాంధ్ర - ఏలేశ్వరం

ఒక వైపు కూరగాయల ధరలు మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు సైతం విపరీతంగా పెరగడంతో పూట గడవని స్థితిలో ఉన్నారు. వర్షాల కారణంగా దిగుబడి తగ్గడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఈ క్రమంలో కూరగాయాల ధరలు ఏకంగా కిలో రూ.100కు చేరువలో ఉన్నాయి. ఇప్పటికే టమోటా ధర సంచరీ కొట్టింది. ఏపీ, తెలంగాణలో గత వారం ఉల్లి కేజీ రూ.60 ఉండగా ఇప్పుడు రూ.80కి చేరింది. టమోటా గతవారం కేజీ రూ.50 నుంచి 60 మధ్యలో ఉండగా, కొన్ని ప్రాంతాల్లో రూ.100 పలుకుతుండగా.. మరికొన్ని ప్రాంతాల్లో రూ.80 నుంచి 90 మధ్య పలుకుతోంది. దసరా పండుగ నాటికి అన్ని కూరగాయాలు కేజీ రూ.100 చేరువ కావొచ్చని ఇప్పటికే మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీనికి తోడు వంటనూనెలు, బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కరెంట్ బిల్లులు యూనిట్ రేట్లు సైతం పెరిగే అవకాశాలు ఉన్నట్లు సంకేతాలు అందుతున్నాయి. దీనితో సామాన్య మధ్యతరగతి ప్రజలు బ్రతుకులు ప్రశ్నార్ధకంగా మారింది.

అమ్మవారిని దర్శించుకున్న మంత్రి సుభాష్

విశాలాంధ్ర - మామిడికుదురు : మండల పరిధిలోని కడలి వాసంశెట్టి వారిపాలెం శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీ దేవీ నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారి రజతోత్సవ వేడుకలు పురస్కరించుకుని ఆదివారం రాత్రి కార్మిక శాఖా మంత్రి వాసం శెట్టి సుభాస్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు మంత్రి సుభాస్‌కి ఘన స్వాగతం పలికారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందచేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అత్యంత ప్రసిద్ధి చెందిన అమ్మవారి ఆలయ విశిష్టతను గూర్చి స్థానికులు మంత్రి సుభాస్‌కి వివరించారు. శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈ నెల 9న విద్యార్థినీ, విద్యార్థులచే సరస్వతి పూజ, 11న సువాసిని స్త్రీలచే లక్ష కుంకుమార్చన, 12న ప్రత్యేక చండీ హోమం, మహా పూర్ణాహుతి, శమీ పూజ అనంతరం అమ్మవారి ఊరేగింపు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 13న అన్న సమారాధన ఏర్పాటు చేశామని భక్తులు అందరూ అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని నిర్వాహకులు కోరారు.

వార్డు మెంబర్లకు శిక్షణా



విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని అన్ని గ్రామ పంచాయితీలలో ఎన్నిక కాబడిన ఉప సర్పంచులు, ప్రతీ పంచాయితీ నుండి ఇద్దరు వార్డు మెంబర్లకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రిఫ్రెషర్ శిక్షణా కార్యక్రమము నిర్వహించడమైనదని ఎంపిడిఓ బికెఎస్ఎస్ వ వెంకట్ రామన్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో ఎంపిడిఓ బికెఎస్ఎస్వ వెంకట్ రామన్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ పరిపాలనకు సంబంధించి గ్రామ పంచాయితీ ఆదాయ వనరులు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీది దీపాలు, గ్రామ పంచాయితీ ఆస్తుల పరిరక్షణ మరియు చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ, మొదలగు వాటిపై శిక్షణ పొందిన టిఓటీల ద్వారా శిక్షణా నిర్వహించారన్నారు. ఈ శిక్షణా కార్యక్రమములో విస్తరణాదికారి (పిఆర్ మరియు ఆర్‌డి) డి శ్రీనివాస్, పరిపాలనాధికారి, వి రామ స్వరూప్, గ్రామ పంచాయితీలలో ఎన్నిక కాబడిన ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు మరియు గ్రేడ్-5 పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ వైద్య శిబిరం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల వంతాడ గిరిజన గ్రామంలో పీహెచ్‌సీ వైద్య అధికారి యశస్వి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా మందస్తు చర్యలో భాగంగా ఈ మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు వైద్య అధికారి తెలియజేశారు. వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం హెల్త్ సిబ్బంది ఇంటి ఇంటికి వెళ్లి ఫీవర్ సర్వేలన్స్ నిర్వహించడం జరిగినది. అలాగే అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించి పిల్లలు కు వైద్య పరీక్షలు నిర్వహించారు. పెద్దలు, పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత గురించి తెలియజేశారు. అలాగే ప్రతి ఒక్కరు కాచి చల్లార్చిన నీళ్లు తాగాలన్నారు.

భువనేశ్వరి మాత మహాచండీ అవతారం

విశాలాంధ్ర - పెద్దాపురం : స్థానిక వర్ణుల వారి వీధిలో వేంచేసిన శ్రీభువనేశ్వరి పీఠంలో సోమవారం భువనేశ్వరి అమ్మవారు మహా ఛండీదేవి అవతారంలో దర్శనమిచ్చారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఐదవ రోజు పీఠాధిపతి చింతా గోపిశర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో ఉదయం నుంచి పీఠంలో మండప ఆరాధన, అమ్మవారికి అయ్యవారికి అభిషేకాలు, అమ్మవారికి సహస్ర కుంకుమ పూజ, నవచండీ పారాయణం, శ్రీచక్రార్చన, చండీ హెూమం మంత్ర పుష్పం, దర్బారు సేవ నిర్వహించారు. మహాఛండీ అవతారంలో అమ్మవార్లు కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా పేరొందిన పెద్దాపురం మరిడమ్మ, కాండ్రకోట నూకాలమ్మ అమ్మవార్లు సోమవారం మహాఛండీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆయా ఆలయ ఈఓలో విజయలక్ష్మి, సౌజన్యల ఆధ్వర్యంలో వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య అమ్మవార్లుకు ప్రత్యేక పూజలు నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.